Reg. No 757.

# అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 9 } 1917 సం॥ మే } సంచిక 5



విషయములు.



చందానిర్ణయము సంవత్సరమునకు.

| | | | |
|---|---|---|---|
| ప్రధానపోషకులకు | రు 25 0 0 | సహాయులకు | రు 5 0 0 |
| పోషకులకు | రు 10 0 0 | చందాదారులకు | 2 0 0 |

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

# ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

## పోషకులు.

1 పాములపాటి సుబ్బయ్యగారు, విలేజిమునసబు, నిడుబ్రోలు.
2 రాజానారయప్పారావు సింహాద్రప్పారావు బహదరు జమీందార్లు, నూజవీడు.
3 రామసింగుగారు నెల్లుట్ల పాపురపు సంస్థానము మేనేజరు, నెల్లుట్ల.
4 రాజా వాసిరెడ్డిచంద్రమౌళీశ్వరప్రసాదు బహదరుమన్నె సుల్తాన్ గారు, ముక్త్యాల
5 అల్లాడి లక్ష్మణరావుగారు కరణం జంగపల్లి.
6 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు.
7 అనంతరెడ్డి దేశాయిగారు పోతారెడ్డిపేట.
8 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టు వకీలు, గుంటూరు.

## సహాయులు.

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజూరంపాడు.
[illegible] అప్పయ్యశాస్త్రిగారు, సికింద్రాబాదా
3 వెలుగూరి పిచ్చయ్యగారు కొదమగుండ్ల.
4 కాకుమాను హనుమయ్యగారు నర్సారావుపేట.
5 బాకరాజు పరాంకుశరావుదేశముఖుగారు, యాదవరము.
6 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు నరసారావుపేట.
7 మల్లాది కామయ్యగారు, చింతపల్లిదొరసాని సంస్థానం గుంటూరు.
8 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు-మిడిదొడ్డి.
9 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.
10 హేజీబు వెంటరామారావుగారు వకీలు సిరిసిళ్ళ.
11 నరసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద.
12 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి.
13 తూము నరసింహారావుగారు కట్టెంపూడి.
14 టేకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమిదీపురం.
15 ఉల్లగంటివీరరాఘవరావుగారు, మక్తాదారు ఆనేపురం.
16 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి.
17 తోర్లకొండ హనుమంతరెడ్డిగారు లోలంపగైరాసేక్ దారు, యల్లారెడ్డిపల్లె.
18 శివపురపు వీరభద్రపాకయాజిగారు, సికింద్రాబాదా.
19 శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు తహశీలుదారు జెగిత్యాల.
20 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట.
21 జూపులూరి వెంకటరత్నంగారు వకీలు, గుంటూరు.

# అభినవసరస్వతి

సంపుటము 9 | జానపాడు<br>పింగళ సం॥ వైశాఖమాసము | సంచిక. 5.

## కృతి విమర్శము.

అభినవపాండవీయము. ఇది గంపలగూడెము కుమారజమీందారుఁడగు రాజా కోటగిరి వెంకటకృష్ణారావుబహద్దరు గారిచే రచింపఁబడిన యొక నాటకము. ఇందుధర్మరాజరాజసూయము మొదలు దుర్యోధనవధానంతరమైన పునఃపట్టాభిషేకపర్యంతము వర్ణింపఁబడియున్నది. ఏపట్ల నెట్టిలోకోక్తి రసజనకమగునో యాపట్ల నది యుపయోగించి పాఠకులకును ప్రేక్షకులకును నగరమానంద సంధాయకముగ నీరూపకము రచించెను- కృష్ణరాయబారమును సంజయరాయబారమును నాం[illegible]తయులోనియంశ మొక్కటేని బోనీయక కడు హృద్యముగ నడపఁబడియున్నవి. తే॥ తగనిమాంసాదులను మెక్కి తప్పఁద్రాగి। చాలఁదిక్కి తుదకు వేశ్యలకుఁజిక్కి। పరసతుల మానధనము జేర్పుఁజిచునట్టి। రాజులకు నేల కాల్పనే రాజపదవి॥ యనుపద్యమువలన నీజమీందారుఁడు మాంససురావేశ్యాది దుర్వ్యసనములకుఁ జిక్కక నిష్ఠమై నుండువాఁడనుట స్పష్టము. గ్రంథకర్త లెప్పటికిని దమ యనుభవప్రకారమే తమకవనము నడుపుచుందురు. కొలఁది ప్రసంగమునకుఁ ప్రత్యేకపాత్రలు నెట్టక నేపథ్యమునుండియే చెప్పించి ప్రదర్శకులకు సౌలభ్యముకల్పింపఁబడియున్న యీరూపకము పాఠకుల ప్రశంసపాత్రకుఁ జాల వీలుగానున్నయది. జూదములో ధర్మజుఁడు శకునిచే "లేలెమ్మికఁ బూటకైన గతిలేనిదరిద్రుఁడవైతివి కక్కటా" యని యాక్షేపింపఁబడుట నీరసముగఁగన్పట్టెడిని.-గ్రంథకర్త పీఠికలో నుదాహరించిన ప్రకారము యత్కించిద్దోషము లున్నను ప్రథమప్రయత్నమగుట నెన్నదగినది కాదు. తిరుపతివెంకటేశ్వరుల పాండవవిజయాదులకుఁ దీసిపోయినను నీనాటకముచాల హృదయంగమమై యలరారుచున్నదనుటకు సంశయములేదు. దీనివెల 0-12-0 గ్రంథకర్తవద్దనే దొరకవచ్చును.

వైదికవర్ణనిర్ణయము-ఇది గుంటూరు వర్ణాశ్రమధర్మరక్షిణిసభలో ముదిగొండ నాగలింగశాస్త్రిగారిచే నుపన్యసింపఁబడి తత్సభాకార్యదర్శులగు కనుపర్తి మార్కండేయశర్మ రంగావఝ్ఝుల హనుమయ్యగార్లచేఁ బ్రకటింపఁబడినది. ఇందు బ్రాహ్మణాదివ

ర్ణములు మొదటినుండియు నుండినవేయని సప్రమాణముగ సహేతుకముగ సయుక్తికముగనిర్దేశింపఁబడియున్నయది. ఈవర్ణాశ్రమధర్మరక్షణసభ గుంటూరున రెండుమూడువత్సరములక్రింద స్థాపింపఁబడి కొంతకాలము ప్రతివారి ముపన్యాసములిచ్చుట మొదలుగాఁగల వర్ణాశ్రమధర్మరక్షణోపాయములు చింతింపఁబడుచుండెఁ గాని ప్రకృతముతత్సభాకార్యదర్శులలో నొకరగు మార్కండేయశర్మగారు చెన్నపురిలో వసించుచు రం॥ హనుమయ్యగారొక్కరేయగుటఁ దగినన్ని సభాకార్యంబులు నిర్వర్తింపఁబడుటలేదు. ధర్మరతులైన పెద్దమనుష్యు లిందువిషయమై శ్రద్ధదీసికొందురుగాక. కరపత్రరూపముననుండు నీగ్రంథము కార్యదర్శులవద్ద నుచితముగానే దొరకును.

## బాలభారతీ గ్రంథమాల.

### అ న ం త పు ర ము.

---

ఇందు నాటకములు, నవలలు, పద్యకావ్యములు, ప్రహసనములు, సంవత్సరమున కాఱువంతున ప్రకటింపఁబడును. గ్రంథముల వెలపుటల సంఖ్యను, చందాదార్ల సంఖ్యను బట్టి నిర్ణయింపఁబడుచుండును. చందాదార్లగాఁజేరువారు ప్రవేశరుసుముక్రింద రు0-4-0 చెల్లించి వి. పి. గాఁబంపినగ్రంథములఁదప్పక యందుకొనుచుండవలెను. ప్రతి చందాదారునకును సంవత్సరాంత్యమున నొకగ్రంథముతోఁ జేదివారములఁ జూపుపంచాంగము చితముగఁ బంపెదము.

వెలువడిన గ్రంథములు

| | చందాదార్లకు. | ఇతరులకు |
|---|---|---|
| ప్రహ్లాద. | రు0-6-0 | రు 0-8-0 |
| కృష్ణరాయబారము | 0-12-0 | 1-0-0 |

త యా ర గు చు న్న వి.

సిరియాలదేవి. (అనంతపుర చరిత్రాత్మక నవల.)

పద్య రత్నావళి. శుకమంజరి.

వినయశీలుఁడు.

పలయువారు క్రిందివిలాసమునకు వ్రాయుఁడు.

ఏ. పి. కవి. సంపాదకుఁడు.

బాలభారతీ గ్రంథమాల,

అనంతపురము.

---

క॥ ఇందు విమర్శింపఁగఁదగు। సందర్భంబులవిమర్శ సలిపియయుంటిఁ
డెందమున జొన్పిపఠింపుఁడు। సందేహముపీడఁగలదుసత్ప్రాజ్ఞసురులారా! ॥

* తే॥ బ్రహ్మసంతతియైనట్టి బ్రాహ్మణులకు
బ్రహ్మసుతులందు నొక్కఁడై పరఁగు విశ్వ
కర్మసంతతివారైన కనకకారులు
జ్ఞాతులయ్యెదరంట యీకతవినుండు॥ 104

క॥ సీతారామబుధోక్తుల। నేతీర్పఖండించియుండు టెఱుఁగు న రుకదా
ఆతీరునుడులసారం। బీతీరుగ్రహింపఁబడియెనీతీర్పరిచేఁ॥ 105

ఆ॥ కనకకారు లొకరెకాదుచూ జ్ఞాతులు
ప్రథములైనయట్టి బ్రాహ్మణులకు
బ్రహ్మసృష్టమా ప్రపంచంబు సర్వంబు
నగును జ్ఞాతివర్గ మరసిచూడ॥ 106

క॥ కొందఱుసాక్షాద్బ్రహ్మకుఁ। గొందఱుతద్బ్రహ్మసుతులకుంగల్గుటచే
నందఱిది బ్రహ్మవంశమె। యందఱునుఁ జ్ఞాతిజనులె యన్యోన్యంబుఁ

---

మఱియు నీసాక్షి విశ్వకర్మయను నామ మాయననామములలో నొకటియై యున్నదనియు విశ్వకర్మ కుమారుఁడు త్వష్టయను పేరుగలవాఁడనియుఁ ద్వష్టయనఁగాఁ జిత్తరువులు చెక్కువాఁడని యర్థమనియు వడ్రంగమనువృత్తిని వాడుకలోకిఁ దెచ్చుటచే నాతనికా పేరు వచ్చినదనియుఁ జేతిసంబంధమైనపనులతో జీవించెడి యన్నితెగలవారును విశ్వకర్మచేతనే సృష్టింపఁబడిరనియు నాదిమూర్తిగాక మఱియొకవిశ్వకర్మ యున్నాఁడనియు నతఁడు కమసాలులను సృష్టించియుండవచ్చుననియు నీవిశ్వకర్మ సృష్ట్యాదిని దనక్రింద నుపనాయకులుగానుండి పనిచేయుటకుఁ జతుర్ముఖబ్రహ్మచే సృజింపఁబడిన నవబ్రహ్మలలో నొకఁడనియుఁ జెప్పుచున్నవాఁడు.

* కనుక నవబ్రహ్మలలో నొకఁడైన విశ్వకర్మవంశమువారు చతుర్ముఖబ్రహ్మయొక్క వంశమువారే. ఈ కారణమునుబట్టి వాదికులమువారును బ్రతివాదులకులమువారును దాయాదులయియున్నారు. కనుక వివాదమున కేమియుఁ గారణముండఁగూడదు.

తే॥ ఇతరజనములబాంధవ్య మెట్టులున్న
బ్రాహ్మణక్షత్రవిట్శూద్రవర్ణ మనుజు
లెల్లరుఙ బ్రహ్మకేకద యేరుపడిరి
వదనబాహూరుపదములవలననుండి॥ 108

ఉ॥ ఆవిధి బ్రహ్మకుం గొడుకులయ్యెడు వర్ణచతుష్టయప్రజల్
కేవల మన్నదమ్ములను కీర్తివహింపక హెచ్చుతగ్గులఙ
భూవలయంబునఙ మెలఁగఁబోలునె విప్రులు హేమకారకుల్
భావము లైక్యమందఁ దగుబంధుతమైఁ జరియించుచుంటకుఙ॥ 109

శా॥ సీతారామమనీషిసాక్ష్యమును వీక్షింపంగ నొక్కండునుఙ
ఖ్యాతగ్రంథపుసూక్తి గన్పడదు, సత్యం బిట్టులుండంగఁ ద
త్సీతారామబుధప్రదర్శితకృతుల్ శ్రేష్ఠప్రమాణంబులం
చేతీర్మన్నిభ కొన్నిగ్రంథములపై రేత్తంగ నుంకించెనో॥ 110

§ తే॥ పురుషసూక్తాదులం దెవ్వొ పుటలఁ గూడఁ
బేరుకొనియెను బాతిక ప్రీతిగాఁగ
అబ్బుధోక్తులఁ బురుషసూక్తాదులందుఁ
గల దిటంచునుఁ దాఁ జూపఁగలుగునొక్కొ॥ 111

---

§ వాదితరఫు 2వ సాక్షిఁ (శిష్టాసీతారామశాస్త్రి) చెప్పినసంగతులకుఁ బురుషసూక్తము 14వ పుటయును విష్ణుపురాణము సప్తమాధ్యాయములో 286వ పుటయును భాగవతము సప్తమస్కంధములో 201 పుటయుఁ గాశీఖండము 622వ పుటయుఁ బ్రమాణములు. ప్రతివాదులు రథకారులుకూడ బ్రాహ్మణులనిచెప్పుటకుఁ గృష్ణయజుర్బ్రాహ్మణము 10వ పుటయును నాపస్తంబశ్రౌతసూత్రము 240 వ పుటయుఁ బ్రమాణముగాఁ జూపినారు. ప్రస్తుతపుఁగమసాలులు రథకారులని నిశ్చయించుటకుఁ దగినయాధార మే మియును లేదుగనుక నీవాదమున నేవిధమైనలాభమును లేదు. వారు విశ్వబ్రాహ్మణులమనియుఁ దరువాత బ్రాహ్మణులమనియుఁ జెప్పుకొనుటకుఁ గ్రమముగాఁ జేయుప్రయత్నములు దీనికిఁ గొంచెమైనను సహాయముచేయవు. ఏమియు నర్థములేని పదముల కిట్లర్థముచెప్పుట వారి యనాలోచనమును బక్షపాతమునే సూచనచేయును.

తే॥ బ్రహ్మ వదనాదికావయవములనుండి
భూమిదేవపుంగవముల్ పుట్టిరనెడి
గ్రంథముల్ తన కనవసరంబులుకద
పురుషసూక్తంబు నెట నవసరముకాదు॥ 112

తే॥ అప్రమాణంపువాదంబు నాచరించి
బళిర! శిష్టాన్వయుఁడు స్తోత్రపాత్రుఁడయ్యె
• సప్రమాణంపువాదంబుసలిపికూడ
నయ్యె మల్లాదివంశ్యుఁ డనాదృతుండు॥ 113

క॥ సత్యంబు జనవిరుద్ధ మసత్యమెజనరంజకంబుజగతిని, గాదే
మత్యమరాచార్యుండని స్తుత్యతగన్నట్టిబుధుఁడుదూషితుఁడగునే॥

సీ॥ గర్తపురింగూడఁ గాలూఁదవచ్చిన
స్త్రీపునరుద్వాహ మాపినాఁడు
దొడ్డయుర్లాంసభఁ దొంగిచూడఁగవచ్చు
తరుణీవివాహముం దరిమినాఁడు
వెయిపండితులుగల్గు వేపర్లసభ విశి
ష్టాద్వైతవాదంబు నాఁగినాఁడు

---

(18) తుచ్ఛవంశజులైనఋషులు వాదికిని వాదికులమువారికిని బ్రవరులైయున్న మాత్రమున వారిని సంకరులఁగాఁ జేయఁజాలరు. ఆఋషులు పారమార్థికఘనతగల వారగుటవలన వారిని స్వగోత్రప్రవరులఁగా నవలంబించిరో లేక తత్సంతతివారే వీరగుదురో తెలియదు.

• గొప్పపండితుఁడైన వాదితరఫు మొదటిసాక్షి (మల్లాదిరామకృష్ణసోమయాజులుగారు) యీదావాలో వాదికంటె నెక్కువశ్రద్ధవహించి తనకులమందుండెడి దురభిమానమును వెల్లడిపఱచుచు నకస్మాత్తుగాఁదోఁచెడితలఁపులుగల తెలివితో బ్రాహ్మణేతరుఁడుకూడఁ దపస్సువల్ల బ్రాహ్మణుఁడుకావచ్చునని సామాన్యముగా బ్రాహ్మణులుగాఁజెప్పఁబడెడి విశ్వామిత్రుఁడు మొదలయినవారుండుటచే నిరాకరింపలేక యొప్పుకొన్నాఁడు.

తగు నుపన్యాసకతాశక్తి సెపాటి
గానరాఁడనుకీర్తి గాంచినాఁడు
ధర్మసంస్థాపనమునందు దక్షుమైన
యట్టి యత్యద్భుతప్రజ్ఞ యమరియున్న
రామకృష్ణమనీషి తీర్పరికినిట్లు
దురభిమానయుతుండుగాఁ దోఁచె నకట! ॥

క॥ ఇక్కేసునజాకంటెను। నెక్కువశ్రద్ధవహించెపండితుఁడెక్
వెక్కసమున న్యాయాధిపుఁడక్కట! దురభిమానమారోపించెన్

ఉ॥ ధర్మమునాశ మొందుటకుఁ దానెదనోసి మహీమియాట దు
ష్కర్ములొనర్చువాదముల ఖండనసేసి సనాతనంపుఁ ద
ద్ధర్మమునిల్పఁ బాటుపడెఁ, దాదృశుఁడైన మహానుభావుపై
మర్మవిభేదకంబులగుమాటలువ్రాయఁ గలం బెటాడెనో॥ 117

క॥ నేనొక్కండనెవాదిని। గానిందునధర్మదృష్టిగల యెల్లరకున్
దీనవివాదంబున్నది। కాననెయిటువచ్చియజ్వకష్టంపడియెన్॥ 118

---

వసిష్ఠుఁడు వ్యాసుఁడు విశ్వామిత్రుఁడు మొదలయినవారు మొదట నపవిత్రుల నియుఁ దరువాతఁ దపమువల్ల విముక్తిఁజెందినవారనియుఁ దెలియుచున్నది. వాదితరపు 3వసాక్షి (చెళ్లపిళ్ళ వెంకటశాస్త్రిగారు) ప్రతివాఁడును బుట్టుకవల్ల శూద్రుఁడనియు నుపనయన కర్మమువలన బ్రాహ్మణుఁడగుచున్నాఁడనియు బ్రాహ్మణులైనతలిదండ్రు లకుఁబుట్టినయాపిల్ల బ్రాహ్మణునిభార్యయగునంతవఱకు శూద్రదిగానేయుండునని యుఁ జెప్పుచున్నాఁడు. మార్పునకుఁజేయవలసినకర్మలు రాజైనవిశ్వామిత్రుని బ్రాహ్మ ణఋషినిగామార్చిన బహుశతవత్సరాచరితతపస్సుతో సామ్యముగలవిగానేయుండ వలెను. క్షత్రియాదీతరవర్ణజులఁ బ్రాహ్మణులఁగాఁజేయుటకుఁ గావలసిన తపస్సు లేకయే సామాన్యముగా నిప్పుడుచేయు నుపనయనము మొదలగు నితరసులభకర్మలు శూద్రబాలకుని బ్రాహ్మణునిగా మార్చుననియనుకొనుట గింజలోనుండెడి పప్పును గనుగొనక పై బెరడును బొగడినట్లుండును. ఈచెప్పిన వాసంగతు లంతసకారణములని యొప్పుకొనరుకాని యావిధమైన మార్పుకలుగునని యొప్పుకొనుటవలనఁ బుట్టుకవల్లఁ గలుగు హెచ్చు సత్యముకానట్లు కనఁబడెడిని.

క॥ ధర్మము నెడలంగలిగిన । ధర్మాధిపు సత్యనిష్ఠత నెచాటెడినీ
తీర్మానము పరికింపఁగ । గర్మవశంబునను నాకుఁగా నేర్పడియెన్॥

ఇది వాదికే యనుకూలమైన యంశము. వాదిపూర్వు లొకప్పు డపవిత్రులైనప్పటికి వారిపారమార్థికగుణములు పవిత్రముచే సినవనియు వాదికిఁ బారమార్థికగుణము లేవైన నున్నను లేకున్నను దేహసంబంధమయిన యపవిత్రత యేమియుఁ బొందలేదనియు నాయభిప్రాయము. ప్రతివాదులు చెప్పెడి గోత్రములనుబట్టి యసంబద్ధత నంగీకరించుటకు వీలు లేదు.

(19) ప్రతిష్ఠ చేయుటకుఁ బారమార్థికగుణములచే నేసంఘము వా రర్హులని విచారించుటకో నటించిన నటింపునంతయు నటించి యిఁక నాచారమునుబట్టియు నాచారము మతసంబంధమయిన కట్టుబాటుగా నేర్పడుటను గురించియు విచారించెద. పూర్వకాలమునుండి మతసంబంధమైనకర్మలు బ్రాహ్మణులుమాత్రమే చేయించుచున్నారు. పూర్వికులు దేవునితో సంభాషణాదిసంబంధము గలుగఁజేసికొనుటకుఁ దగిన యాధ్యాత్మికగుణములు గలిగియున్నందువలన నాయా కర్మలు చేయించుటకై నియోగింపఁబడియుందురు గాని తద్వంశజులు కూడఁ బూర్వికులకు నిజమైన ప్రతినిధులు కారు. జాతిభేదము లేని తెగలలోవలెనే పౌరోహిత్యమునకుఁ దగినవారి నేర్పఱచుకొనుట యట్టి పదవి కుండవలసిన యోగ్యతల ననుసరించి యుండు నెడలఁ బ్రథమమం దుండుటకై యేర్పఱుపఁబడిన యాయోగ్యత కొంతవరకైనను నిలుపఁబడునని యూహింపవచ్చును. కాని హిందూదేశములోవలె వంశపారంపర్యమునుబట్టి యేర్పఱుపఁబడుచున్నందు వలనఁ బ్రత్యేకముగాఁ బురోహితుఁ డొకసంఘమువాఁడుగా నేర్పడి యట్టిసంఘము విధివిహితమన్నట్లు స్థిరమయిపోయినది. అట్లు స్థిరపడిపోయిన సంఘమునకు వెల్పలనున్న యేమంచిభూతమును దానిలోపలికిఁ జొరఁజాలదు. ఇట్లు క్రమక్రమముగా వంశపరంపరాగతమయిన యాసంఘమందలి మంచియంతయుఁ బోయి మన కపేక్షింపఁదగని మడ్డిమాత్రమే శేషించియుండెను. ప్రథమమునఁ బురోహితకృత్యమునకై యేర్పఱుపఁబడిన యధ్యాత్మికగుణము లెన్నఁడో మఱచిపోయి తన్మూలమున లౌకికలాభములు పడయుటకుమాత్రమే శ్రద్ధాళువులైయుండుట ప్రస్తుతపుఁబురోహితసంఘమువారి స్థితియైయున్నది. కావున మహాభారతములో బ్రాహ్మణశబ్దమునకున్న యర్థమును మఱచిపోవలసివచ్చినది. సత్య మసత్యమునకు దాన మాత్మంభరిత్వమునకు క్షమ యీర్ష్యకు మంచినడత యహంకారమునకు నుపకార మపకారమునకు వైరాగ్య మత్యాశకు దయ క్రూరత్వమునకుఁ గ్రమముగా స్థలమిచ్చుచున్నవి.

• తే॥ ఎన్ని మెలికలుతిరిగినఁ గన్నమునకు
నాగమల్లనఁజనుక్రియ నాకులంపు
నారలే యాదినుండియు బ్రాహ్మణులుగఁ
దలఁప బడుచుండిరంచొప్పె ధర్మనేత॥ 120

---

ప్రథమము జనసామాన్యమున కైహికసాధనమునకై యేర్పడిన పురోహితసంఘమునకీప్రస్తుతబ్రాహ్మణులు చెందియున్నట్టు లంగీకరించెడి యాచార మెన్నఁదగినది కాదు. అటువంటియాచార మంగీకరింపఁదగినదని యేశాస్త్రప్రమాణమును జూపలేదు. దేవతాప్రతిష్ఠలు సర్వజనసంబంధమయినవనియు నైహికపురోవృద్ధి కేర్పడలేదనియుఁ జెప్పుటకు వీలుకాదు. ఒకసంఘమువారే గురువులుగా నంగీకరించు నాచారమునకు నేనంత ప్రామాణ్యమీయను. శ్రుతిస్మృత్యాదులకున్నంతప్రామాణ్యమాచారమునకుగూడ నున్నదని యీకోర్టువారు సెప్పుకొనుట కధికారమున్నదాయని సందేహము.

(20) ఈవిషయమై శాస్త్రములయొక్క సాహాయ్యముతో దీర్పుచెప్పుటకు వీలులేదను నాయభిప్రాయమువలన వాదియొక్కయుఁ బ్రతివాదులయొక్కయుఁ గులముల హెచ్చుతగ్గులఁదేల్చుట కుభయవాదులు దాఖల్‌చేసిన గ్రంథముల విచారించుట యనవసరము. గ్రంథములు బ్రాహ్మణుఁడెట్లుగానుండవలసినదియు నేమేమిపనులుచేయవలసినదియుఁ దెలియఁజేయును. ఇందు మనమువిచారింపవలసినది యిప్పుడు బ్రాహ్మణులమనిచెప్పుకొనువారు శాస్త్రప్రకార ముండవలసినరీతిగా నుండుచున్నారా? నిజమైన బ్రాహ్మణులుచేయఁదగినకర్మలు చేయుటకుఁ దగియున్నారా? యనునదియై యున్నది. ఎన్నిశాస్త్రములుపరిశీలించినను నీప్రశ్నములకు జవాబొసంగుట కష్టము. ప్రస్తుతము బ్రాహ్మణులను పేరుమట్టుకు నిలిచి యాబ్రాహ్మణధర్మములు త్వరితముగ నశించుచున్నవి.

• (21) జనులు వాడుకలోఁబెట్టుకొనిన బ్రాహ్మణాదిశబ్దముల వాస్తవార్థము విచారింపక ప్రస్తుతవ్యవహ్రియమాణమగు నర్థమునుబట్టియే విచారించినచో వాదిని బ్రాహ్మణుఁడనిచెప్పుటకు నాకేమియు సందేహములేదు. ప్రతివాదులు మేముబ్రాహ్మణులమనిచెప్పుకొనుటకును వీలులేదు. హైందవులుమనస్సులలోఁ బారమార్థికగుణముల విషయమై యనేకము లనుకొనినప్పటికి సర్వసంఘమతసంబంధకార్యములకును వాదికులమువారిని బ్రాహ్మణులుగా నెంచుచున్నారు.

* ఉ॥ ఒప్పెనుగాని యాది తమరొక్కరె పారము సేసి విద్యవా
రప్పటినుండికూడ భువి నజ్ఞులపై నధికారమూనుటన్
గొప్పతనంబునొందుటకుఁ గోరిక సేయక యన్యులైనవా
రొప్పి స్వహీనపుంగతికి నుండినవారలటంచు వ్రాసెడిన్॥ 121

§ చ॥ పలుకుఁబడింగడించి కడు బ్రాహ్మణు లెన్నొతగాలనుండియున్
బలిమిని హీనజాతి కిటు పాఱఁగఁద్రోలిరికాని స్వర్ణకా
రులఁ బ్రథమంబు వారలును రూఢిగఁ గుంభిని దేవులంతవా
రలె యయి యున్న వారలని వ్రాసెను మున్నిభుగారు చూడుఁడీ॥ 122

• క॥ ఉండుట నాధానంబను
కొండొకకర్మంబు వారుగూడను ఘనులై
యుండిరని భ్రాంతిపడియెడు
మెండుగ నీతం, డిదేటి మేధయొ యెఱుఁగన్॥ 123

---

ఆచారము బలవత్తరమగుటవలన స్వయముగా నిరుత్సాహులును నాచారమందు బట్టుదలగలవారును నైన హైందవులు దాని నుల్లంఘించుటకు ధైర్యసాహసములు లేక యుండిరి-ఎన్నియో తరములనుండి వాదికులమువార దేవిధముగా నేర్పడినతక్కినమూడు కులములవారికంటె నెక్కువయని యెన్నఁబడుచున్నారు.

* తెలివిలేమిచేఁ దక్కినకులముల కీకులముతో సరితూఁగవలెననెడి యుద్దేశము కలుగనేలేదు-ఈగురుమతమువారు విద్య తమసొమ్ముచేసికొనిరి. తెలివి యజ్ఞానము మీఁద నధికారము చెలాయింపకమానదు-ఇంగ్లీషువిద్యవల్ల స్వాతంత్ర్యమునుగుఱించియు మర్యాదనుగుఱించియు నూహాలుపుట్టినపిమ్మటనే తక్కినకులములవారు తమస్థితికిని భూసురులమని గ్రంథములలో వ్రాసికొనుచున్న బ్రాహ్మణులయొక్కస్థితికిని గల తారతమ్యమునుగూర్చి యాలోచించుట కారంభించిరి.

§ ప్రతివాదులు పెక్కుతరములనుండి సంఘములోఁ జాల నీచస్థానమునకుఁ ద్రోసివేయఁబడియుండిరి-ఆస్థానమునుండి వారిప్పుడు తలయెత్తుటకువీలులేనంత ప్రాబల్యము(పలుకుఁబడి) బ్రాహ్మణులకుఁ గలిగిపోయినది.

• శాస్త్రప్రకారము వారుచెప్పుకొను పుట్టుకనుబట్టియే యొకవిధముగా నిప్పుడు వారికిచ్చెడిమర్యాద యీయఁదగినదికాదని సూచించుచున్నది-షోడశకర్మలుం గలిగి వేదచోదితమగు నాధానముకూడఁ జేయవచ్చునను సంగతినిబట్టిచూడ వారు మొట్టమొదట బ్రాహ్మణులకంటెఁ దక్కువవారు గాకయుండవచ్చును.

క॥ ఆధానంబున్నంతనె యాధట్ల బ్రాహ్మణులుగ నెంచెడియెడల౯
బాధించుదన్ని పాదుఁడు నేధరణిన్ బ్రాహ్మణుండ నెటుగాననుచు౯॥

తే॥ వానికింగూడ రౌద్రాభిధానమైన
యాగమొక్కటి విధియించె నాగమంబు
ఒక్క యాధాని కేవచ్చి యుర్విసురత
రౌద్రయాగికి నేరీతి రాకయుండు॥ 125

* ఉ॥ లేకయ యేప్రమాణమును లేఖిని చేతఁ జెలంగ నెంచు ని
పోకడ సొంతయూహమెయిఁ బోయినవాఁడఁట, వ్యాసలేఖనల్
కైకొనునప్డు వ్రాయఁదగు గ్రంథమునంతయు జెడ్జిమెంటులో
వాకొననౌనొకో జనులవాడుక దొప్పున నిగకుండఁదా౯॥ 126

---

ఇప్పుడు సంఘములో హీనమైనస్థానమును బొందియున్న మాటమాత్రము నిరాకరించుటకు వీలులేదు-ప్రతివాదుల ప్లీడరు వాదించినవిధముగా బౌద్ధులకాలములో శిల్పాద్యన్యవిద్యలయందే గణ్యతయుండుటవలన శిల్పములయందే శ్రద్ధవహించి పారమార్థికవృత్తుల నభ్యసింపక పోవుటచే బ్రాహ్మణులయొక్క కోపమునకుఁ బాత్రులైయుండవచ్చును-అట్లు వారికోపమునకుఁ బాత్రులైనందువలననో లేక యప్పటినుండియే మేము బ్రాహ్మణులమని చెప్ప మొదలుపెట్టినందువలననో యెందుకెప్పటికిని నధోగతినే యుండవలసివచ్చినదో, చెప్పుటకు వీలుకాదు-ఆయన చెప్పెడిసంగతులు యుక్తములైనవే కావచ్చును. బ్రాహ్మణకులమునకుఁ జెందియున్న వైదికులును నియోగులును బోట్లాడుకొని చిరకాల మొకరియందొకర కసూయకలిగియుండుటయు నందొకరెక్కువబలమునువహించి రెండవవారి నణఁగఁద్రొక్కవలెనని నిరాదరణచేసిన కొంతకాలమున కణఁగఁద్రొక్కివేయఁబడిన సంఘము వారియొక్క ఘనత వయసుచేయఁబడినది కావచ్చును-ఈవిధమైనసంగతులు హైందవప్రభువులు రాజ్యముచేయుచు బ్రాహ్మణుల కున్నతస్థానములిచ్చినకాలములో జరుగుటకు వీలుగానుండెను.

*ఒక యూహవలనఁ జెప్పునదియే కాని చరిత్రాది ప్రమాణసిద్ధమైనది కాదు గనుక నిది యుపయోగించుటకు వీలులేదు-జనాభిప్రాయమును బట్టి వాదిని బ్రాహ్మణునిగా నెంచవలెను-ప్రతివాదుల నటుల నెంచుటకు వీలులేదు.

కం॥ అపుడమిదాల్పుమిన్నకు
నోపిక నేలయుసనొప్పి యువిదలఁ గన్నా
కై పరఁగు చంద్రమతియను
నాపె యొకతె యాలియగుచు నలరెనుమిగులన్॥ 101

సీ॥ ఒరులకెన్నఁడు బాము లొదవకుండఁగ నాఁడు
నాఁడులకింపుగా నడుపుఁ బాడి
పాడిపంటలచేతఁ బజలమన్పఁగఁజాలు
చాలుఁదానిడి పార్లఁ జాలు నేలు
ఏలుబడినిగల్గు గోలలఁ బ్రేమించు
మించు వేల్పులఁ గొల్చు మేలిపూల
పూలఁజాలగనిచ్చు నేలమూలలఁ బెంచు
పెంచుచుండు నెమళ్లఁ బెనఁగియాడు
ఆడువా(ండ్రందు) గొప్పదా నసముచేత
చేతలెల్లను మంచివై చెలఁగినిక్క
నిక్కమే తనమగనికి నిగ్గుఁ బెంప
పెంపడరెఁ జంద్రమతియను వెలఁదిమిన్న॥ 102

సీ॥ తగవైనమాటల సొగసైనపాటల
నగుమోము తేటల నలువ చెలువ
ఉసురులపై నెమ్మిఁ దొసఁగులఁ బోఁజిమ్మి
యొసఁగుటలోఁ దమ్మినుండు కల్కి
గెలుపుల వెరపీయఁ గొలఁదులసడి సేయ
కలఁకలువడిఁ ద్రోయ గట్టుపట్టి
దడమైనకల్ముల నుడివ్రానితాల్ముల
మడినూను చెల్ముల మలపగ చెలి
నాఁగ జిలిబిలిపలుకులు నాయమైన
సిరులు గరువంపు గెలుపులు చెలువు పొలుపు

గలిగి బంధువు లలరఁ జక్కనగుత్రోవ
గలది చంద్రమతియనెడి కలువకంటి॥ 103

సీ॥ తనకున్న కొలఁదిఁ బేదల కిచ్చునేకాని
యొరులనెన్నడుదూఱి యోర్పువిడదు
కాఁపురంబుల లోట్లు గని మాన్పునేకాని
వ్రేలునఁజూప దేగోలనైన
ఊడిగంబులు సేయు నువిదలుండినఁగాని
తనసొంతపనుల బద్ధకముగనదు
మంచిబుద్ధులనేఱి పెంచఁజూచునెకాని
చెడుచెయ్వులకు సేరఁ జేరనీదు
చేతిపను లెన్నోరకములు సేయనేర్చి
విద్దెలందున మిక్కిలి వేడ్కగలిగి
కాఁకయనునదిలేకనిక్కంబునమ్మి
మనెను జంద్రమతియనెడి మగువమిన్న॥ 104

సీ॥ చూచెనా చల్లనౌ సొబగులువీతెంచ
కుందునెమ్మదిగాసి డిందుపఱచు
పల్కెనా యొరుబోంట్ల యల్కవోఁ దరిఁబట్టి
మాటలనేర్పుమై తేటలీను
నడచెనా యలుకుడు వొడచూపకయప్రాఁకు
నుసుఱుల కిక్కట్టు పొసఁగకుండ
చేసెనా వేల్పుకై సేఁతలే బత్తియు
ముత్తియు ననువొంద మూటఁగట్టు
వినిన మున్నెన్నికను గనుగొనిన గరిత
కతలు సత మెదఁదగుల నిక్కంపుఁదెఱఁగు
గాంచు, మంచిగొనంబు లీకరణి మేను
దాల్చెననఁ జంద్రమతియను తలిరుఁబోఁడి॥ 105

సీ॥ అందంబులకునున్న చందంబులను నెన్ను
పొందునింపుచునుండు పొలఁతిమిన్న
బన్నంబులను దేర్చు జన్నంబులొడఁగూర్చు
పున్నెంబు నెఱవేర్చు బోటిగున్న
నేరాలవడిఁదన్ని గారాలనిడి చిన్ని
మారాల తెగలన్ని మాటుచాన
ఇబ్బందులడఁగించి సిబ్బంది వెఱఁ ద్రుంచి
యుబ్బొందుటలుడించి యొప్పు చేడె
వన్నియలగున్న మావి హొంబట్టు తావి
దాల్చెనను మేనితీవి పెందలఁపుటీవి
నోదవుగోనములదీవి డాలూరు బావి
యనఁగఁ జంద్రమతియనెడి యన్ను దనరు॥ 106
కం॥ అన్ననఁబోఁడికి రాయల మిన్న హరిశ్చంద్రునకును మిసిమిగలాఁడై
చిన్నారిగున్న యొప్పుల పొన్నారియొకండుకొడుకు పుట్టెంగడిమిన్
కర॥ పుట్టుగడె మొదలు పకతుర
చెట్టల పేర్వెనినయంత జేవురురంగున్
నెట్టన మొగమునఁ గలిగెడు
నట్టివలన లోహితాస్యుఁడందురు వానిన్ 109
సీ॥ ఆలోహితాస్యుఁడా నల వలరాయండు
సొగసునఁ గనరాని మగఁటిమిపస
ఆలోహితాస్యుఁడా నల వేడి వేలుపు
చాయఁగూడుట నాళ్లజానుగనుట
ఆలోహితాస్యుఁడా నల వేల్పుదొరచూలు
విప్పుగన్నులఁ గల్మి వెలసియుంట
ఆలోహితాస్యుఁడా నల లిబ్బిదొరపట్టి
గ్రాలుసొమ్ములజిగిఁ గడనునికిని

గోముగలవాఁడు చక్కనిమోమువాఁడు
ఆముగలవాఁడు హాయలున నలరువాఁడు
నేమముగలాఁడు జగముల నోముఁగలఁడు
లోహితాస్యుండునాఁగఁ జెల్వుగలవాఁడు॥ 109

సీ॥ చిన్నప్పుడే విద్దెలన్నింట గడిదేఱి
యొజ్జలకడ లొంగి యుండువాఁడు
అందపుమిన్నయా నని పేరువడి లాతి
హాన్నుబోటులఁ జూడకుండువాఁడు
అనుఁగుకాంద్రకు నెప్డు చనవరియైయుండి
యెఱుఁగనట్టుల రచ్చ నెసఁగువాఁడు
ముద్దుమాటల తేటల మురువువాఁడు
గద్దరింపులు లేనట్టి గట్టివాఁడు
కల్ల పసినాఁడు నెఱుఁగని పిల్లవాఁడు
లోహితాస్యుండునాఁగఁ జెల్వుగలవాఁడు॥ 110

క॥ వారికిఁ బ్రెగడలలోపల
పేరుగలిగి తెలివి తేటపెంపున జిగిచే
నోరుపునఁ గూర్మి నందఱి
గేరెడి యొకదిట్ట సత్యకీర్తియనంగన్॥ 111

క॥ మంతిరియైయెసఁగెనుగా। సింతైనను వంత లేని చెలువునఁబజలన్
సంతసముపొందఁజేయుచు।మంతనములకాటపట్టు మానికమనఁగన్॥

సీ॥ పలుబడినిగల్గు పొలిలులుసతమేగు
నచ్చటిలోటుపా ట్లరయుచుండు
పంటలకై నీటివనరు లెన్నొయొనర్చు
పన్నులదండడిఁ బల్కకుండు
బీదల నెంతేని బేర్మిమైగనిపెంచి
విద్దెలబాటల నెలయఁజేయు

బడులెన్నొ పెంచి యెద్దడుల స్రుక్కఁగఁ జేయు
లంచాలమారులఁ గొంవెపఱచు
జూదమును దొంగతనమును జూఱఁబుచ్చి
తగవు నాయంబు పున్నెంబు తగులఁ జేసి
లంజతనమును డొంకునల్లరిని మాన్పి
అడరె నాసత్యకీర్తి ప్రెగ్గడ సతంబు॥ 113

క॥ అట్టి ప్రెగడనుడిసడిచే పట్టియుసుఱుతాల్పుగమిని బాడిగ నేలన్
దిట్టహరిశ్చంద్రుఁడునా జెట్టిబువిం బ్రోచుచున్న చెన్నగు తఱిలోన్॥

సీ॥ మబ్బులపై నెక్కి గుబ్బలిగమి ద్రొక్కి
నిబ్బరింపులనిక్కి నెగడువాఁడు
రాకాసిగమిఁబట్టి చీకాకుపడఁగొట్టి
డాకైనవాల్పట్టు డంబువాఁడు
అచ్చర మేల్రచ్చి మెచ్చునాటలహెచ్చు
ముచ్చటింపులనిచ్చు మురియువాఁడు
ఈవిమ్రాకు పెనంగి చేవఁజూపఁగడంగి
చావునీనిద్రమింగి జరుగువాఁడు
మొదటిదెసవాఁడు మిన్ప్రోలిఁ బ్రోచువాఁడు
వేయికన్నులుగలవాఁడు వేల్పుఱేఁడు
నిక్కువీనుల తేజిపై నెక్కువాఁడు
బడలిచూపుల మొక్కఁలీ డొక్కనాఁడు॥ 115

సీ॥ హొయలుమై మెయినిండి బయట మిన్కులునింపు
వలెవాటుదుప్పటి పైఁజెలంగ
మగరాలజిగిచాలు, మంచివెన్నెలడాలు
నెఱపుబొమిడికంబు నెత్తిమెఱయ
బలుతావు లెలయించు వాడనిపూదండ
లొఱపుమై మెడనిండ నొప్పియుండ

ముజ్జగంబులనేలు మురిపెంబుదోతెంచు
తళ్కుచువాలు కైదళదళమన
ఈవులిడు మానికెపుగద్దె నెనసి యగ్గి
జముఁడు సోకుసు బడమటిచక్కిఱేఁడు
గాలి జక్కులదొర తిగకంట్లు గొలువ
క్రాలి వేగంటి పేరోలగంబు సేసె॥ 116

వ॥ అప్పు డింతింతనరాని సంతసంబునఁ బెచ్చుపెరిఁగి యచ్చ రమమచ్చెకంటు లొయ్యారంపుటాటల నెయ్యంపుఁ దియ్యదనంబు లియ్యఁ, దమ్మిచూలుపుట్టువు నెమ్మిగదుర సతమ్మును ముమ్మరంబుగ వీనులలరఁ దేనెలొలుకు జానైనపాటల నాటించి వీణెయమీటుచుండ, జిలిబిలితళుకులొలుకు పలుకువాలు కులుకులాడుల మొలకనవ్వుల తేటలతో నాటలాడు వింజామరల చేవిసరునఁ దావులీను తెమ్మెర మొత్తముచేఁ జెదరీచెదరక కదిసీకదియక యటునిటుకదలుచుండు ముం గురులంగని తేఁటిదాటులని చూపఱులు తేపతేపకు సందియంబునొందు చుండ, బాసవాల్గిట్ట లాసతో దోసిలులొగ్గి కైవారంబులుసేయ, జాగుసేయక వేగరు లాఁగువా గుబ్బతిల్ల ముజ్జగంబులంగల సుద్దుల నొద్దిక వెల్ల డింపుచుండ, గొనంబులఁ దనివిమైఁ గొనియాడుచుఁ బఱి హారులబారులు చేరువం జేరంజని తీరైనపేరులంజీరుచుండ, బుట్ట పుట్టువు ప్రొద్దువంగడపుటొజ్జ జగంబునేస్తి వెన్నునారవపుట్టునప్ప నెలఁగన్నాఁడు కటివేలుపుకేడపమేనినంజదుమారంబునకల్ చూపుఁ బాసినచేడె పెన్మిటి మొదలు జడదాల్పుల పిండులు బలిసికొలువఁ బేరోలగంబునఁ దబసితలకట్టులంగాంచి జేజేలరాయం డిట్టులనియె॥

క॥ జడదారులార! వినుఁడెయ్యెడలన్ మీరెఱుఁగనట్టి యేలికమొత్తం
బడరదుగావున నేనీ। యెడమిమ్మొకటడు(గుచుంటి) నెంతయుఁ బేర్మిన్॥

క॥ తిగజగముల నిక్కపునుడి
నెగడ వెనుక నిప్పు డున్న నేలదొరలలో

బాగడికనుగన్న యాతఁడు
తగునే తెలియంగఁ బల్కఁదగునే కడిమిన్ ॥ 119

క॥ అట్టిఁడు దిట్టఁడు గలిగిన
నెట్టన మీయెదల దిటవు నెలకొలిపియుఁ గు
ల్కట్టిపడఁ జెప్ప డందఱు
కట్టంగ హెచ్చరికఁ బెంచి గజిబిజిలే (కే)॥ 190

తే॥ అనుచు జేజేలసామి యిట్లానతీయ
వినియు విననట్లు జడదార్లు వెనుకముందు
నొకరి (నొక్కరు)గన్గొనుచుండి యేమి
చెప్ప వారాక తబ్బిబ్బుఁ జెంది రంత॥ 121

సీ॥ పైకి మోమెత్తి పెన్బయలుచూచెడివారు
క్రిందిమోమున నేల గీయువారు
ఏమితోఁపక రచ్చ నిటునటుగనువారు
కనుసన్న నొరుదెస గాంచువారు
డిఱక పూసలపేరు లొగిఁద్రిప్పుకొనువారు
గోరులుమీటుచు గొణుగువారు
తలలనాడించుచుత్తలపాటుపడువారు
నోఱపుమై నొడులుగఱచువారు
వాఁడువాఁడని గుసగుసలాడువారు
ఆడువార్వలె రిత్తలై యడఁగువారు
అడుగువారిని గసరి పొమ్మనెడివారు
నాఁగఁ దపసులగమి మూఁగి పోఁగుగట్టె॥ 122

సీ॥ ఎదొ చెప్పఁగా లేచి యదిగాదనుచు నంది
యంబంది కూర్చుండు నాతఁడొకఁడు
కొండొకదొర నెఱుంగుదుఁగాని యతనియం
దునఁ దప్పితఁడువచ్చె ననునొకండు

ఇందఱుండఁగ నీవె యెంతయుఁ బెద్దవే
యని మందలించు నొక్కని నొకండు
వేగంటికి జవాబు నీఁగ లే రెవరని
యుందు రేమోయని కుందునొక్కఁడు
జడలుసవరించి వెట్టినా సడలునొక్కఁడు
బుడిపినీటను గెలికెడి బోడయొకఁడు
కడవసము మాటికిని గప్పు వెడఁగొకండు
నాఁగ జడదార్లు సుశివళ్ళచే గలఁగిరి॥ 123

ఉ॥ పెద్దవునీవు చెప్పుమని వెన్నున నొక్కని గోకు నొక్కఁడుం
డద్దిర! యాతఁడుండ నను నారడిపెట్టకుమంచు నొక్కఁడుం
డద్దెసఁజూపుఁ గన్సయిగ నాతఁడు తేఁకులకొజ్జగానఁ దా
నొద్దియె చెప్పునంచొకఁడు నిట్టులజోగులు తల్లడిల్లుచున్॥ 124

సీ॥ ఏదో చెప్పకయున్న నెందుకీరనునొకం
డడియాస యిది గేలి యనునొకండు
చెప్పినఁ దప్పైనఁ జెఱుపేమియనునొకం
డనినచో నగుబాటె యనునొకండు
ఏల లేచితివేవొ ప్రేలకుమనునొకం
డద్దు లేదందుకం చనునొకండు
గోచితిన్నగఁబెట్టి కూర్చుండుమనునొకం
(డాగుమో యొడ్డెయంచ)నునొకండు
ఇటుల వేలుపుదొరకు జాబీయలేక
అంద అన్ని తెఱంగుల నరయుచున్న
కానవెలవర్ల వేగంటిఁ గాంచి ప్రొద్దు
కొలపుటొజ్జ వసిష్ఠుండు దెలివిబమ్మ॥ 125

ణములు తలక్రిందుబోధలు చేయునవియని యెల్లరికిది గుదురేమో! అట్లు చేయకుండుటకై శ్రీధరీ యాత్మప్రకాశాఖ్యవ్యాఖ్య ఇట్లు వ్రాయుచున్నారము. "పాదోరువక్షస్థలతో ముఖతశ్చేతి బ్రాహ్మణాదిభిః ప్రాతిలోమ్యేన సంబంధః" అనఁగా 'పాదోరువక్షస్థలతో ముఖతశ్చ" అను దానికి ప్రాతిలోమ్యముచే ముఖబాహూరుపాదములవలన బ్రాహ్మణ క్షత్రియవైశ్య శూద్రులు జనించినట్లు సమన్వయము చేయవలెనని తెలిపియున్నది. దీనివలన విష్ణుపురాణము బ్రాహ్మణాదివర్ణములు జన్మమువలననే విభాగింపఁబడినవని తెలిపినట్లు బాలుఁడుగూడ గ్రహింపఁగలఁడు ఇఁక

## వాయుపురాణము వర్ణవిభాగము

వినిపించినవిధము నించుకవిందము. (వా-అ. 8) "తతస్సర్గే హ్యవష్టబ్ధే సిసృక్షో ర్బ్రహ్మణస్తువై, ప్రజాస్తా ధ్యాయత స్తస్య సత్యాభిధ్యాయిన స్తదా, మిథునానాం సహస్రంతు సోఽసృజద్వై ముఖాత్తదా జనాస్తే హ్యుపపద్యంతే సత్త్వోద్రిక్తాః సుచేతసః। సహస్రమన్య ద్వక్షస్తో మిథునానాం ససర్జహ। తేసర్వే రజసోద్రిక్తాః శుష్మిణశ్చా ప్యశుష్మిణః, సృష్ట్వాసహస్ర మన్యత్తు ద్వంద్వానా మూరుతః పునః। రజస్తమోభ్యాముద్రిక్తా ఈహాశీలాస్తు తేస్మృతాః। పద్భ్యాంసహస్రమన్యత్తు మిథునానాంససర్జహ ఉద్రిక్తా స్తమసా సర్వే నిశ్శ్రీకా హ్యల్పతేజసః" పిదప సృష్టి రచింపఁబడినదగుచుండఁగా నాప్రజలను సృజించు బ్రహ్మ తనయొక్క ముఖమువలన సహస్రదంపతులను సృజించెను. ఆజనులు సత్వగుణప్రధానులును మంచిమనస్సుగలవారునై యుండిరి. తరువాతఁ దనవక్షమునుండి సహస్రమిథునములను బుట్టించెను. వారందఱు రజోగుణప్రధానులును నగ్నిహోత్రులును ననగ్నిహోత్రులును నై యుండిరి. పిదపఁ దనయూరువులవలన మఱియొక దంపతీసహస్రమును సృజించెను. వారు రజస్తమోగుణములు రెండును బ్రధానములుగాఁ గలవారై యనాచారులుగాఁ దలఁపఁబడిరి. అనంతరము తనపాదముల

వలన మఱియొక మిథున సహస్రమును బుట్టించెను. వారందఱుఁ తమోగుణప్రధానులై నిష్క్రియులును నల్పతేజస్కులును నైరి. అని సూతుఁడు శౌనకాది మహామునులకుఁ దెలిపియున్నాఁడు. దీనింబట్టి మానవసృష్టి గావించఁదలఁచినపుడే బ్రహ్మ తనముఖమునందు సత్వగుణప్రధానులయిన జనులను బాహువులందు రజోగుణప్రధానులయిన ప్రజలను నూరువులందు రజస్తమోగుణప్రధానులైన మానవులను బాదములందుఁ దమోగుణ ప్రధానులయిన మనుజులను బుట్టించినట్లు వాయుపురాణము తెలిపినదని సులువుగా సామాన్యజనులుకూడ గ్రహింపఁగలరు. ఈపుట్టిన ప్రజాభాగములకు బ్రాహ్మణాది జాతినామములిందు వర్ణింపలేదే, కారణమేమైయుండునని కొందఱు శంకింపవచ్చును వారు సందేహము నివర్తించుకొనుటకు నాయధ్యాయములోపలనే 155 శ్లోకము మొదలుకొని 172 వఱకున్న శ్లోకములను బఠించినయెడ వెనుకఁదెలిపిన మిథునసహస్రచతుష్టయము బ్రాహ్మణాది చాతుర్వర్ణ్యమని విశదముకాఁగలదు. గ్రంథవిస్తరభీతిచే నిట నాశ్లోకముల వ్రాయవిరమించితిమి. మనమూర్తిగారు తమవాదమును గుణకర్మములనుబట్టి జాతివిభాగము గావించినదనుదానిని వాయుపురాణము నిరూపించియుండఁగా నది తమవాదమును సిద్ధాంతముచేయుచున్నదని చెప్పి సామాన్యజనులను మోసపుచ్చు టెందుకో తెలియకున్నది. పురాణములను జూడకయే యందలి ధర్మములను దెలిసికొనకయే యార్యధర్మోపదేశకులమని చంకలుకొట్టుకొన్నఁ బ్రయోజనమేమి? ఇట్లు బ్రాహ్మణాదివర్ణ చతుష్టయమిథునములు బ్రహ్మయొక్క ముఖబాహూరుపాదములవలనఁ బుట్టినట్లు వర్ణింపఁబడియుండుటచే మనమూర్తిగారు ప్రశ్నార్ణవము 11 పుట "స్త్రీలకు శూద్రులవలె వేదాధికారము లేదట? వీరిస్త్రీల కెచటనుండి బ్రాహ్మణత్వమువచ్చెను"? అనియడిగిన ప్రశ్నవాక్యములు నిష్ప్రయోజనములయినట్లు తెలిసికొనందురుగాక. ఇంతియగాక యీయర్థమునే యింతకంటె విపులముగా

(బ్రాహ్మణక్షత్రియ వైశ్యశూద్రులు తమతమజాతిస్త్రీలం గూడ బ్రహ్మయొక్క ముఖబాహూరుపాదములవలనఁ బుట్టినట్లు సూతసంహితయందుఁ దెల్పఁబడియున్నది) అది "సూతసంహిత, వర్ణవిభాగ ,, "అను శీర్షికక్రిందఁ జదువఁగలరు.

## హరివంశమువర్ణవిభాగము

ఇట్లు చెప్పుచున్నది. చూడుఁడు- హరివంశము, 3 వది యగు భవిష్యపర్వమున 21 వ అధ్యాయము "దక్షః ప్రజాపతిర్భూత్వా సృజతే విపులాః ప్రజాః, అక్షరా ద్బ్రాహ్మణా స్సౌమ్యాః క్షరా త్క్షత్రియబాంధవాః, వైశ్యా వికారతశ్చైవ శూద్రా ధూమవికారతః, శ్వేతలోహితకైర్వర్ణైః పీతైర్నీలైశ్చ బ్రాహ్మణాః, అభినిర్వర్ణితా వర్ణాః చింతయానేనవిష్ణునా, తతో వర్ణత్వమాపన్నాః ప్రజా లోకే చతుర్విధాః, బ్రాహ్మణాఃక్షత్రియావైశ్యాశ్శూద్రాశ్చైవమహీపతే, ఏకలింగాఃపృథగ్ధర్మాఃద్విపదాఃపరమాద్భుతాః,యాతనాయాభిసంపన్నాఃగతిజ్ఞాఃసర్వకర్మసు. త్రయాణాంవర్ణజాతానాం. వేదప్రోక్తాఃక్రియాస్మృతాః........తతోనిర్మాణసంభూతాః శూద్రాఃకర్మవివర్జితాః తస్మాన్నార్హంతి సంస్కారంనహ్యత్రబ్రహ్మవిద్యతే" అనిజనమేజయుఁడు వైశంపాయనునితో వాక్రుచ్చియున్నాఁడు. ఇందు వెనుకటిగ్రంథములవలెనే పుట్టుకనుబట్టి జాతివిభాగముగావింపఁబడుటయేకాక జనులందఱుద్విపదులును నేకాకృతులును నయియుండినను వేఱువేఱుధర్మములుగలవారనియు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకుమాత్రమే వేదోక్తక్రియలు గలవనియు శూద్రులకవి లేవనియుఁగాన నుపనయనసంస్కారార్హులుకారనియుఁ దెలియుచున్నది. ఇఁక.

## శ్రీమద్భాగవతమువర్ణవిభాగము

నుగూర్చి యిట్లు నిమి చమస సంవాదరూపమున నుడివియున్నది "ముఖబాహూరుపాదేభ్యః పురుషస్యాశ్రమైస్సహ, చత్వారో

జజ్ఞిరే వర్ణాః గుణై ర్విప్రాదయః పృథక్" ఇందులకు శ్రీమ దాంధ్ర భాగవతమున "హరి ముఖబాహూరు వరపదాబ్జములందు వరుసఁ జతు ర్వర్ణవర్గసమితి, జనియించె" నని యున్నది దీనింబట్టి శ్రీమ ద్భాగవతముకూడఁ బుట్టుకలోనే బ్రాహ్మణాదివర్ణములు వేఱువేఱుగా నున్న వని స్పష్టీకరించినట్లు తెలియవచ్చుచున్నది. ఇఁక.

## సూతసంహితవర్ణవిభాగము.

నేవిధముగాఁ జేసియున్నదో కొంచెముపరికించుదము. (సూతసంహిత 12 వ అధ్యాయమునుఁజూడుడు) "తస్య వేదవిదాం శ్రేష్ఠా బ్రహ్మణః పరమేష్ఠినః, మహాదేవాజ్ఞయా పూర్వవాసనాసహితాన్ముఖాత్ బ్రాహ్మణా బ్రాహ్మణస్త్రీభిస్సహజాతా స్తపోధనాః, తస్య హస్తా త్సహస్త్రీభి ర్జజ్ఞిరే పృథివీభుజః ఊరుభ్యాం సహితా స్త్రీభిః జాతా వైశ్యా శ్శివాజ్ఞయా, పద్భ్యాం శూద్రా స్సహస్త్రీభిః జజ్ఞిరే వేదవిత్తమాః స్వస్త్రీషు స్వస్యవేదేనమార్గేణోర్ధ్వస్వయంభవేత్॥ అపరా సూత్తమాజ్జాత స్త్వనులోమః ప్రకీర్తితః ఉత్తమాస్వపరాజ్జాతః ప్రతిలోమఇతిస్మృతః" ఈశ్వరాజ్ఞచే బ్రాహ్మణులు బ్రాహ్మణస్త్రీలతోఁగూడ బ్రహ్మయొక్కముఖమునుండి పుట్టిరి. ఆబ్రహ్మయొక్క భుజములనుండి రాజులు రాజస్త్రీలతోఁగూడఁ బుట్టిరి ఆబ్రహ్మయొక్క తొడలనుండి వైశ్యస్త్రీలతోఁగూడ వైశ్యులును నాతని పాదముననుండి శూద్రస్త్రీలతోఁగూడ శూద్రులునుబుట్టిరి. తక్కువ జాతిస్త్రీలయం దెక్కువజాతిపురుషునివలనఁబుట్టినసంతాన మనులోమమనియుఁజెప్పఁబడుచున్నది. ఉత్తమజాతిస్త్రీలయందు నీతిజాతిపురుషుల వలనఁగలిగినసంతానము ప్రతిలోమమనియుఁజెప్పఁబడుచున్నది. ఇట్లు హిందూమతప్రమాణగ్రంథములెల్ల జన్మమువలననే వర్ణములుగలిగిన వని వేనోళ్ల ఘోషించుచుండఁగా నీఘోషలనెల్ల మన సోదరగ్రామణులైన యార్యనారాయణమూర్తిగారు పెడచెవిని నిడి తాఁబట్టిన కుందేటికి మూఁడేకాళ్ళను లోకోక్తి ననుసరించి గుణకర్మలనుబట్టియే

వర్ణవిభాగముగావించవలయునని వాదించుచున్నారు ఇది యార్యధర్మోపదేశమగునా?

### జ్యోతిశ్శాస్త్రము వర్ణవిభాగము.

నుగూర్చి కాలామృతగ్రంథముఖమున నిట్లు చెప్పుచున్నది “క్రూరా భానుతమశ్శనిధ్వజకుజా శ్శుక్రార్యసౌమ్యేందవ స్సౌమ్యాస్తే పురుషాః కుజార్కగురవో రాహ్వింగు శుక్రాః స్త్రియః, తచ్ఛేషాస్తు నపుంసకా గురుభృగూ విప్రౌ కుజార్కౌ నృపౌ, వైశ్యౌ చంద్రబుధౌ తదన్యకులజో మందస్తు వర్ణేశ్వరః” ఇందుగురుశుక్రులు బ్రాహ్మణగ్రహములు, సూర్యాంగారకులు, క్షత్రియులు, చంద్రబుధులు వైశ్యగ్రహములు, శని శూద్రగ్రహము ” అనఁగా మీఁదఁ జెప్పినగ్రహము లాయాజాతికారకులని భావము. సర్వార్థచింతామణి యను మఱియొకగ్రంథమందు “విప్రౌ భవేతాంగురుదానవేడ్యౌ దినేశభౌమౌ నరపాలముఖ్యౌ, సోమశ్చ విట్ వైశ్యకులప్రసూతౌ దినేశపుత్రస్తు చతుర్థవర్ణః” గురుశుక్రులు బ్రాహ్మణులు, సూర్యాంగారకులు క్షత్రియులు, చంద్రబుధులు వైశ్యులు, శనైశ్చరుఁడు శూద్రుఁడు” అని తెలిపియున్నది ఈచెప్పినగ్రహములు బ్రాహ్మణాదివర్ణకారకములని బృహజ్జాతకములోని యీశ్లోకము బలపఱచుచున్నది. “విప్రాదిత శ్శుక్రగురూ కుజార్కౌ శశీబుధ శ్చే త్యసితోంత్యజానాం” ఇందులకు భట్టోత్పలవ్యాఖ్య యిట్లుచెప్పుచున్నది. “విప్రాదితో బ్రాహ్మణాదేః వర్ణచతుష్టయస్య గ్రహాధిపతయో భవంతి.యధా శుక్రగురూ బ్రాహ్మణానామధిపతీ, కుజరవీ క్షత్రియాణాం, శశీవైశ్యానాం, శూద్రాణాం బుధః” ఇందువలన గురుశుక్రాది గ్రహములు బ్రాహ్మణాది జాతి చతుష్టయమునకుఁ బ్రత్యేకసృష్టి కారకములనివ్యక్తమగుచున్నది.

### సుశ్రుతమువర్ణవిభాగము.

నుగూర్చి యేమివచించియున్నదో యించుక దెలిసికొందము. ఈవిషయమై యార్యధర్మోపదేశకులగు మన యార్యనారాయణమూ

ర్తిగారికి గురు పరమగురు పరాత్పరగురులును నార్యసమాజ సంస్థాపనాచార్యులును నభినవవర్ణవ్యవస్థాబోధకులును నగు శ్రీదయానంద సరస్వతీస్వాములవారు సత్యార్థప్రకాశ తృతీయసముల్లాసమున 52 వ పుటలో బాలుర విద్యాధ్యయనారంభమునుగూర్చి ముచ్చటించు సందర్భమున సుశ్రుతసూత్రస్థానమందలి ద్వితీయాధ్యాయవచన మొకదానిని బ్రమాణముగా గ్రహించియున్నారు. అది యీప్రస్తుతచర్చకు నుపయోగకారిగా నుండుటచే దాని నిందుఁ బొందుపఱచుచున్నవారము. "బ్రాహ్మణ స్త్రయాణాం వర్ణానా ముపనయనం కర్తుమర్హతి, రాజన్యో ద్వయస్య, వైశ్యో వైశ్యస్యైవేతి, శూద్రమపి కులగుణసంపన్నం మంత్రవర్జ మనుపనీత మధ్యాపయేదిత్యేకే" ఇది సుశ్రుతము యొక్క రెండవయధ్యాయపు వచనము. బ్రాహ్మణుఁడు మూడువర్ణములకును, అనఁగా బ్రాహ్మణక్షత్రియవైశ్యులకును, క్షత్రియుఁడు క్షత్రియవైశ్యులకును వైశ్యుఁడు వైశ్యునికిని యజ్ఞోపవీతమొసగి చదివింపనగును. శూద్రుఁడు కులీనుఁడును శుభలక్షణయుక్తుఁడును నయ్యెనేని అతనికి మంత్రసంహితనువదలి తక్కిన సమస్తశాస్త్రములను జదివింపవచ్చును. చదువను వచ్చును. కాని యతనికి నుపనయనము చేయరాదు" అని యనేకాచార్యులమతమని సెలవిచ్చియున్నారు. ఈవ్యాఖ్యానమును జదివి మనమొక లోతైన సారాంశమును గ్రహించవలసియున్నది. అదేమన? సుశ్రుతమును మీఁదఁగన్పఱచిన ధర్మశాస్త్రములవలెనే బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రవర్ణము లున్నవని తెలిపి యందు బ్రాహ్మణుఁడు మూడువర్ణములందును, క్షత్రియుఁడు క్షత్రియవైశ్యవర్ణములందును వైశ్యుఁడు తన వైశ్యవర్ణమందును గల బాలుర కుపనయనము గావింపవలెనని చెప్పుటచే గుణకర్మలనుబట్టి వర్ణవిభాగముఁ జేయవలెనను మూర్తిగారివాదము నిర్మూలమగుచున్నది. అదేమనెదరా? ఎనిమిదేండ్లప్రాయములోనున్న బాలురయందు నేగుణకర్మలు గానఁ గానవచ్చును? కానరావు. రానిచో వారి నెట్లు

మనము విభాగింపఁగలము? ఇట్లనిన మూర్తిగారు శ్రీదయానందస్వామివారు బాలబాలికలను బరీక్షించి వర్ణవ్యవస్థ విధించవలసినకాలమును (సత్యార్థప్రకాశ 115 వ పుటను) "గుణకర్మములచే వర్ణవ్యవస్థ స్త్రీలకుఁ బదియారవవర్షమందును పురుషులకు నిరువదియైదవ వర్షమందును బరీక్షయందు నిర్ణయింపవలయును" అని తెలిపియున్నవారు. దానిననువదించియే నేను ప్రశ్నార్ణవము (7 వ పుట) "బ్రహ్మచర్యానంతరము స్నాతకులై గురుకులమునుండి వెడలివచ్చు సమయమందుఁ బరీక్షానుసారముగా భిన్నభిన్న వర్ణములను బొందుచుండిరని యవైదికుల కెట్లు తెలియును" అని మీకుఁ జీవాట్లతో హితబోధచేసి యుండలేదా? మరల నన్నేల యడిగెదరు? అని ప్రశ్నింపకపోరు. అపుడు మనము మీరు వేసినచీవాట్లను మేముసావధానముగాఁ జదువుకొంటిమి. పరమానందముకలిగినది. కాని కొన్ని సంశయములుకలిగినవి వానిందీర్పవలెనని మూర్తిగారిని వేడుకొని వారి నిట్లు ప్రశ్నింతము. ఆప్రశ్న లేవన? స్వామి! మీగురువులును మీరును జూపిన సుశ్రుతసూత్రస్థానసూత్ర ముపనయనానంతరము వేదము మున్నగు విద్యలు చదివింపవలెనని చెప్పలేదా? చెప్పిన నుపనయనమునకు ముందు బాలురను బరీక్షించి వర్ణవిభాగముచేయవలెనా? వలదా? పురుషులకిరువదియైదవయేటను స్త్రీలకుఁ బదియాఱవ వర్షమందును బరీక్షానుసారముగా వర్ణవ్యవస్థచేయవలెనని యిదివఱకే చెప్పలేదా? అటులేనిమన బాలురకుఁ దాముచెప్పినట్లు బ్రహ్మచర్యానంతరము స్నాతకులై (వేదములనన్నిటిని జదివినమీఁద) గురుకులమునుండి వెడలివచ్చు సమయమందుఁ బరీక్షానుసారముగా భిన్నభిన్నవర్ణములనుబొందిన (ఇరువదియైదేండ్లువచ్చిన) మీఁదగడ్డములు మీసములు మొదలగురోమములు పొడుగుసాగియుండుటను జూచుకొనియా మన ముపనయనముచేయవలసినది? అని యడుగుదము. ఇట్లడుగఁగనే "ఛీ ఛీ అట్లుకాదు. మాగురువులవారు (సత్యార్థప్రకాశ 43వ పుటను)

"ద్విజులు తమయింట మగబిడ్డల కెనిమిదేండ్లు నిండగానే యజ్ఞోపవీత మును గన్యలకు యథాయోగ్యమగు సంస్కారమును జేసి యాచార్య కులమునకు (వారివారి పాఠశాలలకు) బంపివేయవలయును" అని యా జ్ఞాపించియుండలేదా? యని మందలింతురు. అటులేనిస్వామి! మీ రిపుడు సెలవిచ్చినదానింబట్టి మాకుఁ గొంత తెలివివచ్చినదికాని మన బాలురకు మీస్వాములవారియానతిప్రకారము వర్ణవిభాగములతోఁ బనిలేక యే యేయేజాతివారమా యాజాతివిహితమైన యుపనయనసంస్కారమును జేయించి బాలురను గురుకులవాసమున కంపఁగా వారచట నిష్ఠమెయి వేదశాస్త్రముల నధ్యయనముచేసి స్నాతకులై యింటికిరా నపుడు మనము పరీక్షింప వారిలోఁగొందఱు గుణకర్మలనుబట్టి శూద్రులైన యెడవారిజన్నిదములను ద్రెంచి కొందఱు శూద్రకన్యలను వారిమెడల కంటఁగట్టి మనసదనములనుండి వెడలనడఁచవలసినదేనా? ఇరువదియైదేండ్లదాక బాలుఁడును బదియాఱేండ్లదాక బాలికయును మనతోఁగలిసి యుండి భోజనాదులు జేసి వేదాదులభ్యసించి సంపాదనపరులయి తుదకువృద్ధులమైన మనకింత యన్నపానాదులొసఁగి రక్షింపవలసిన యీడువచ్చినమీఁదఁ బరీక్షింపగా గుణకర్మలనుబట్టి శూద్రులయి యయ్యో! మననుండి విడిపోవలసినదేనా? వారుశూద్రులైనది తెలిసి కొనక యే సుశ్రుతశాస్త్రవిరుద్ధముగా నుపనయనముచేసిన తల్లిదండ్రులకును నాభిక్షులుచదివించి మనయిండ్ల విందులారగించి పోయిన బంధుమిత్రులకును దరువాత వేదములనుజెప్పిన గురులకును నపుడు సంఘము వారుకాని ప్రభువులుకాని చేయవలసిన శిక్షలేమి? పరలోకమందు రానున్న నరకములేవి? వీనింగూర్చి మీరుకాని మీగురులుకాని గ్రంథము లేమేని వ్రాసినారా? అని యడుగుదము. అపుడు మూర్తిగారు మూర్ఖులారా! మాగురువులవారు (సత్యా॥ 93 వ పుటను) నేను (ప్రశ్నార్ణవము 12 వ పుటను) "యథేమాంవాచంకల్యాణీమావదాని జనేభ్యః బ్రహ్మరాజన్యాభ్యాగ్ం శూద్రాయ చార్యాయ

వేదాంత శాస్త్రంబగు, సాక్షాత్సాంబుండును జంద్రార్ధ శేఖరుం
డును నగు శివుండంతర్యామియగుఁ బదాంగుష్ఠ గుల్ఫజంఘజానూరు
గుహ్యవృషణకటినాభి జఠర స్తన హృదయకంఠవదనతాలు నాసికా
భ్రూలలాటంబులందును వక్త్రంబునకుఁ బూర్వదక్షిణ పశ్చిమోత్తర
శిరోదేశంబులనిట్లిరువదినాలుగు స్థలంబుల నిరువదినాలుగువర్ణంబులు
న్యాసంబుగావింపవలయుఁ, జంపక శ్యామ పింగ ళేంద్రనీలపావకవహ్న్య
గ్ని విద్యుత్తారక కృష్ణరక్త గౌరశ్యామ శుక్లపద్మరాగ శశిపాండుర
రక్తగౌరేంద్రనీలగౌరరక్త సూర్య నీలోత్పల శంఖ కుందేందువర్ణాభ
శుక్ల దీపసంకాశంబులయిన యీవర్ణంబులందుఁ గొన్ని మహాపాతక
నాశనంబులును గొన్ని యుపపాతకనాశనంబులును గొన్ని క్షుద్రపాత
కనాశనంబులును నై విరాజిల్లు, నన్నోదకసమానంబైన దానంబును
నహింసాసమంబైన తపంబును, సావిత్రీసమంబైన జప్యంబును, వ్యా
హృతిసమంబైన హుతంబును(లేవు) గాయత్రీమంత్రార్థస్వరూపంబైన
శివుండు తచ్ఛబ్దవాచ్యుండును సర్వజ్ఞుండును జగత్సర్గాదికారణుండును
స్వమాయాశక్తిసంభిన్నుండును శివరుద్రాదిసంజ్ఞితుండును నీలగ్రీవుం
డును విరూపాక్షుండును మంత్రమూర్త్యుపలక్షితుండును నాదిత్యదేవ
తాప్రేరకుండును బరమేశ్వరుండును నాదిత్యదేవతాపరిజ్ఞాతుండును
నై విరాజిల్లు, నిట్టిశివునిగూర్చి యీమంత్రంబు జపింపవలయు, నీమం
త్రంబు గురునిచే నుపదేశంబయి దక్షిణయొసంగి యిరువదినాల్గులక్ష
లు జపంబుచేసిన బ్రాహ్మణుండు మహాపాతకయుక్తుండైనను మంత్రసి
ద్ధింగాంచు, చతుస్సహస్రాజ్యాహుతులొనర్చిన మంత్రంబు వినియో
గసాధకంబగుఁ, బ్రాతస్స్నానంబు విధిపూర్వకంబుగాఁ జేసి నిత్యంబు
సహస్ర(జప)ంబు జేసిన సకలార్థసిద్ధియగు, సూర్యగ్రహణంబునఁ బుర
శ్చరణచేసి తర్పణంబొనర్చిన సర్వకామ్యసమృద్ధియగు, సాజ్యంబైన
కరీషచూర్ణంబుచే హోమంబుచేసిన బహుక్షీరగోసహస్రంబులు
గలవాఁడగును, దండులహోమంబునఁ గన్యాసిద్ధియగును, శాలిబీజ

హోమంబునఁ బ్రజాసిద్ధియగు, నష్టసహస్రమంత్రితోదకంబున నభిషే
కించిన దుస్స్వప్నాది నివృత్తియగు, క్షీరాహారుండై లక్షజపంబుచేసిన
నపమృత్యువినాశనంబగు, ఘృతాహారుండై నాభిదఘ్నజలంబులనిలిచి
లక్షజపంబుచేసిన నకంటకంబగు మహారాజ్యంబు సంభవించు, పలాశ
పుష్పహోమంబున మహాభాగ్యంబుగలుగు, వైతసీహోమంబున
శీఘ్రంబుగా వర్షంబుగురియు, మధుహోమంబున రాజవశ్యంబగు,
మధుపాయస హోమంబున స్త్రీవశ్యంబగు, ఘృతహోమంబున సర్వ
కామ్యసిద్ధియగు, నన్నహోమంబున నన్నంబుగలుగుఁ, బంచగవ్యాశ
నుండై లక్షజపంబుచేసిన జాతస్మరుండగు, జానుమాత్రజలస్థితుండై
క్రోధంబుచే శత్రుదిఙ్ముఖుండై సహస్రంబుచేసిన యుద్ధజయంబుగాం
చు, తైలసహితంబుగా నర్కసమిత్తుల హోమంబుచేసిన బ్రాహ్మణేత
రులైనశత్రువుల౯ సంహరించు, సావిత్రి ప్రతిలోమం(బై) బ్రహ్మ
స్త్రంబగు, నిది యభిచారంబులయందుఁ జేయవలయు, గురూపదేశంబు
లేకున్న ననర్థకరంబగు, ఘృతపయస్సులచేతను బంచగవ్యతైలంబుల
చేతను హోమంబుచేసిన శాంతిసిద్ధియగు, నామ్రపత్రహోమంబున
సర్వజ్వరవినాశనంబగు, నౌదుంబరవటాశ్వత్థహోమంబున గోగజాశ్వా
మయక్షయంబగు, నాజ్యపయోహోమంబున సర్వపశుక్షేమంబగు,
జానుమాత్రజలస్థితుండై జపించిన సర్వదోషశాంతియగు, భస్మంబభి
మంత్రించి చల్లిన భూతపిశాచశాంతియగు, బహూక్తులంబనియేమి
యిమ్మంత్రజపహోమంబుల సకలాభీష్టంబులుసిద్ధించు, సావిత్రీజపయ
జ్ఞంబున జ్ఞానయజ్ఞంబు లభించు" నని సూతుండు మహామునులకు
గాయత్రీప్రభావం బెఱింగించి మఱియునిట్లనియె.

—* ఆత్మమంత్రవిచారము. *—

తే॥ " ఆత్మమంత్రంబుదెల్పెద ననఘులార !
బ్రహ్మ ఋషియగు గాయత్రి పరఁగుఛంద

మాత్మ యధిదైవమగు హంసయనెడిమంత్ర
మదియు శివశక్తిరూపమై యలరుచుండు॥ 51

కం॥ లలితహకారముబీజము
దలఁప సకారంబుశక్తి తగనిమ్మంత్రం
బెలమిజపింపుచు సాంబుని
దలపోయఁగవలయు మోహతమ మెడఁబాయన్॥ 52

వ॥ ఈమంత్రంబునకే విద్య శక్తి శివుండు బీజంబగు నెంతయు

కం॥ పదిరెండు వేలుచేసిన
వదలునుబాప (మ్ములెల్లఁ,) బ్రాణాపానా
స్పదమగుహంసమనూత్తమ
మిదిగురుఁడొసఁగినను ముక్తి (నిచ్చు)టగాదే॥ 54

తే॥ (సలుపకున్నను హంసాఖ్యజపము) సేయ
నజపయనుపేరవిలసిల్లు నట్టిదీని
నాస్తికతలేక గురుభక్తి నభ్యసింప
బుద్ధిపూర్వకృతాఘముల్ పొలియునెపుడు॥ 55

తే॥ కోరి వాక్యార్థయుక్తుల గురుముఖముగ
నేనెయాతండ నాతండె నేనెయనుచు
తెలిసి జీవాత్మ పరమాత్మఁగలయునట్టి
నిశ్చయజ్ఞానమబ్బిన నిత్యుఁడతఁడె॥ 56

ఉ॥ ఈవిధమైనజ్ఞాన మొకయించుకయైనను గల్గనేనియున్
గేవలముక్తిగల్గుఁ బరికింపఁగ నీయజపాఖ్యమంత్రమం
దీవిధినిష్ఠలేక యమృతేచ్ఛవహించుట యెంచిచూడఁగాఁ
దా వినువీథిఁ బ్రమింగుచు క్షుధార్తిహరించుట(యౌ నిజంబుగన్॥ 57

చ॥ మఱియును హంసవిద్య పరమంత్రవిభేదినియుం, బరాఖ్య, స
త్వరముగ సర్వదైవముల వశ్యముసేయును, భోగభాగ్యముల్

దొరకు జపంబుచేసినను దోరముగాఁదగు నాయువెప్పుడున్
పరగఁజయంబు విద్యయు నపాయసుఖస్థితిగల్గు నెంతయున్॥ 58

ఆ॥ హంసహంసయనుచు నాదరంబున నెప్డు
పలుకువాఁడుశివుఁడు, బ్రహ్మరుద్ర
దేవతాశ్రితంబు తీవ్రసిద్ధిప్రద
మిదియ గురునిచేత నెఱుఁగఁబడును॥ 59

ఉ॥ రేచకపూరకంబు లవిలేకయె కేవలకుంభకక్రియా
సూచన నాభికంఠమునఁ జొప్పడఁ బ్రాణు నపానుఁ గూర్చి ని
ర్మోచనమస్తకామృతము మోదమునన్ మదిఁ గ్రోలి సాదరా
లోచన నాభిమధ్యమధిరూఢుని శంకరు దీపసన్నిభున్॥ 60

తే॥ ధ్యానమొనరించి యాశివుఁ దత్త్వమూర్తి
కలితచిత్సుధను నభిషేకంబుసేసి
హంసహంసయటంచుఁదా నధికజపము
సేయ జనిమృతిరోగముల్ చెడుటనిజము॥ 61

కం॥ దినదినము సేయనీక్రియ
ననుపగు నణిమాదిసిద్ధు లట నిత్యంబున్
బనివడఁజేసిన నీశత
గనవచ్చు, ననేకులిట్లు గాంచిరి ధరలోన్॥ 62

తే॥ హంసవిద్యకుసరిగాఁగ నన్యమొకటి
ముక్తిసాధన ధరలేదు, పూనిదీని
నొసఁగుగురుమూర్తిసేవ యింపెసఁగఁజేయ
వలయు గురువాక్య మింతైనఁ దొలఁగరాదు॥ 63

కం॥ పరమగురుసేవసేయుచు।పరమార్థముహంసవిద్యప్రాపించియుఁద
త్పరమాత్మగానుదనుఁదా।పరికింపుచుముక్తిగాంచఁ బ్రజ్ఞాన్వితుఁడై॥

సీ॥ దేహజాత్యాదిసమ్మోహంబు వర్ణాశ్ర
మాచారముల వేదమార్గములను

శాస్త్రపురాణార్థజాలంబులను బాద
(పాంసు)వుల్ వ్రాలె నేర్పడఁగవిడిచి
గురుమూర్తి నుపకారపరతఁ జింతింపుచు
తొలఁగక సేవింపవలయు గురుని
గురుభక్తి యెప్పుడు జరిపిన ముక్తుఁడౌ
గురుడె శివుండని యొర(యు)శ్రుతులు
శ్రుతులపలుకులు పరమార్థగతులు దలఁప
తప్పవెంతయు, శ్రుతివిరుద్ధంబు లప్ర
మాణములుకావె తలపోయ మానవులకు
అవి మహానర్థహేతువు లరసిచూడ॥ 65

• షడక్షరవిచారము •

తే॥ ఇఁక షడక్షరిమహిమ మీకెఱుకపఱతు
దాన సంస్కృతి చను, విధీంద్రాదిపదవు
లబ్బు, ఋషి బ్రహ్మ, గాయత్రియగును ఛంద
మధిపుఁ డీశుఁ, డుమాదేవి యగును శక్తి॥ 66

వ॥ మఱియు మాయాప్రసాదబీజంబులు బీజకీలకంబులగు నిమ్మంత్రంబు న్యాసపూర్వకంబుగా గురుముఖంబున నెఱుంగవలయు, వేదపురాణస్మృతిశాస్త్రతర్కభారతశైవవైష్ణవాద్యాగమంబులును విద్వదనుభవంబును స్వసంవేద్యంబగు నీమంత్రార్థంబునందె పర్యవసానంబులగు, నేతదర్థంబు గు(రుముఖ)ంబుగా నెఱింగి యథాశక్తి ధనంబొసంగి తదాజ్ఞఁ బురశ్చరణసేయవలయుఁ, ద్రిషవణస్నానంబుచేసి భస్మోద్ధూళనంబుగావించి యభోజనం(బుగాని)శాకమూల ఫలాహారంబులుగాని హవిష్యంబుగాని యథాశక్తి నంగీకరించి పర్వతాగ్రనదీతీరసాగరోపాంతశివాలయంబులఁగాని వనంబునంగాని ప్రాఙ్ముఖోదఙ్ముఖంబుగా సుఖాసనస్థితుండై ప్రాణాయామమంత్రంబుగావించి మునిఛందోదేవతాశక్తిబీజంబుల స్మరించి యంగన్యాసకరన్యాసంబులుగావించి

మ స్తకలలాటహృదయనాభిపదద్వయంబులఁ బంచాక్షరిచేతఁ బంచాం గన్యాసంబుచేసి గురుం దలంచి నమస్కరించి హృత్పుండరీకమధ్యం బున విద్యుల్లేఖయుంబోలె వహ్నిరూపంబునఁ బ్రకాశించు శివునీ ధ్యా నంబుచేసి యిమ్మంత్రరాజం బాఁబులక్షలు జపంబుచేసి లక్ష తర్పణం బొనర్చి యాజ్యపయస్సులనైన బలాశకుసుమంబులనైనసహస్రహో మంబుచేసిన భుక్తిముక్తిఫలప్రదంబగు మంత్రంబు సిద్ధించు, నట్లుగా కున్న నృత్యమానుండగు సాంబు నీశ్వరు సదాశివు ధ్యానంబుచేసెనేని మంత్రసిద్ధియగు, నిదియుఁగాకున్నఁ బ్రాకృతభావంబువిడిచి నేనెశివుం డనని చింతించినమంత్రసిద్ధియగు, నింక వినియోగక్రమం బెట్లనిన నిత్యంబును ద్వాదశసహస్రజపంబుచేసిన జ్ఞానప్లవంబున సంసారాబ్ధి తరించు, బంచశతలక్షజపంబున నీశ్వరత్వంబును శతలక్షజపంబున రు ద్రత్వంబును నశీతిలక్షజపంబున విష్ణుత్వంబును షష్టిలక్షజపంబున బ్ర హ్మత్వంబును జత్వారింశల్లక్షజపంబున విరాడాత్మస్వరూపంబును వింశ ల్లక్షజపంబున దేవేంద్రత్వంబును లక్షజపంబున దీర్ఘాయుష్యంబును షట్కర్మసిద్ధియుఁ గలుగు, నిది వినియోగంబింకఁ బూజావిధానం బెట్లనిన హృదయకర్ణికయందు నీమంత్రంబునఁ బూజింపవలయు, నట్లు గాకున్న సూర్యచంద్రాగ్నిమండలంబునందైనను బ్రతిమయందైనను శివునిఁ బూజింపవలయు, నాస నావాహ నార్ఘ్య పాద్య పునరాచమన స్నాన వస్త్ర యజ్ఞోపవీత భూషణ గంధ పుష్ప ధూప దీప నైవేద్య మాల్యానులేపన నమస్కార విసర్జన లాదిగాగల పూజా విధానంబు సర్వంబును షడక్షరమంత్రంబునఁ జేయవలయు, హృత్పద్మ కర్ణికామధ్యంబునందే యావాహనోద్వాసనంబులు గావించి పూజించిన ముక్తిసిద్ధించు, నట్లాట సర్వంబును బరిత్యజించి షడక్షరజపకరుండు కావలయు, షడక్షరజపంబున సర్వసిద్ధులుం గలుగు మఱియును॥ 67

## ధ్యానయజ్ఞము

తే॥ ధ్యానయజ్ఞంబు దెల్పెద మానులార!
పొసఁగ శ్రద్ధను వినుఁ డిది భుక్తిముక్తి
ఫలదమగుఁ బరాత్పరతరం బైనయట్టి
తత్త్వమూర్తియమై ధ్యేయతనువహించు॥ 68

సీ॥ పరశివతత్త్వంబు భావింప సాక్షియు
నాత్మయు నవిషయ మగుటఁ జేసి
స్వస్వరూపధ్యానసంగతి కుదురదు
కరచరణాదులు గలుగునట్టి
యాకృతి ధ్యానార్హమగుఁగాని నిర్గుణ
తత్త్వంబు భేదమాధ్యానమునకు
విషయంబుగాదెందు వినుఁడు తచ్ఛివమూర్తి
యర్ధనారీరూప యమలకాంతి
చంద్రమౌళి త్రినేత్ర ప్రసన్నవదన
అసితగళ వరదాభయహస్త చిత్ర।
మకుట సర్వవిభూషాసమంచితాంగ
బ్రహ్మవిష్ణుమహేశ్వరోపాస్యమాన॥ 69

తే॥ స్వస్వరూపానుసంధానసత్ప్రమోద
మున మహాతాండవముసేయు పురుషమూర్తి
తలఁచిచూడఁ బరాత్పరతత్త్వమునను
తగుఁ బ్రసన్నైకమూర్తి యోతపసులార!॥ 76

తే॥ అరయ నత్యంతనిర్ముక్తయగుచు 'వేద
దర్శితయగు పరామూర్తిఁ దనమనోంబు
జాతమందున ధ్యానంబుసలిపిరేని
భుక్తిముక్తుల నప్పుడే పొందఁగలరు॥ 71

వ॥ జ్ఞానాజ్ఞాన మహామాయావిద్యాదుల కభేదంబగు పరాత్పర తత్త్వంబు స్వప్రధానాస్వప్రధా(న సమ)ప్రధానరూపంబుగా. నుత్తమమధ్యమాధమాధికారంబుల చేఁ గ్రమంబుగాఁ ద్రివిధోపాస్యంబగు శక్తియొక్క జ్ఞానాకారజాడ్యాకారా ద్యాకారంబులునుం దక్కనుం గలయాకారంబులతోడను నేకత్వంబువహించుపరతత్త్వంబు త్రివిధోపాస్యంబగు, నీశ్వరోపాధిసంపన్నంబునగు పరతత్త్వంబు త్రివిధోపాస్యంబగు, బ్రహ్మశక్తిబీజంబులగు సత్త్వరజస్తమోగుణంబులచేఁ దాదాత్మ్యంబగు పరబ్రహ్మంబు త్రివిధోపాస్యంబగు, సృష్టిస్థితిలయకర్తలగు బ్రహ్మవిష్ణుమహేశ్వరులును వారల యుపాధులును వారలచే స్వీకరింపఁబడు మూర్తులును బ్రహ్మరూపంబునఁ జిత్తపాకానుగుణంబుగాఁ జింతనీయంబులగు, మధ్యమాధమమూర్తులగు నగ్న్యాదిదేవతలను బ్రహ్మబ్రహ్మరూపంబుగాఁద్రివిధోపాసనచేయవలయు, శబ్దస్పర్శాది పదార్థపంచకంబును నాకాశాదిభూతపంచకంబును భౌతికంబులైన యండభేదంబులును నండమధ్యస్థిత లోకంబులును లోకమధ్యస్థిత దేశంబులును మేరుమందరాది పర్వతంబులును దేవర్ష్యాదినిర్మితంబులైన నదీనదంబులును వాపీకూపతటాకాదులును మహత్తరంబులగు వనంబులును సముద్రంబులును సముద్రాంతర్గతంబులగుసత్త్వంబులును దిశలును విదిశలును దివారాత్రంబులును ననాగతాదులగుకాలంబులును జరాయుజాండజస్వేదోద్భిజ్జంబులును బ్రాహ్మణాదివర్ణంబులును బ్రహ్మచర్యాద్యాశ్రమంబులును సుఖదుఃఖభోగసాధనంబులును గర్తృకారయితృకర్మకరణకార్యంబులును బ్రమాతృప్రమాణప్రమేయప్రమితులును విధినిషేధవిద్యావిద్యలును వంధ్యావంధ్యలును వివిధవాదంబులును నస్తినాస్తీతివాదంబులును సర్వంబును మహాత్ములైన బ్రహ్మవిదులు బ్రహ్మరూపంబుగా నుపాసింతు రెంతయు॥ 72

# సమ్మోదినీ గ్రంథమాల, గుంటూరు.

భాషాభిమానులారా!

ఇందు సంస్కృతాంధ్రహిందీ భాషా విశారదులయి యాంధ్రదేశమునఁ బ్రఖ్యాతివడసిన విలేఖకులచే సకలజనోపయోగములగు నవలలు, నాటకములు, ప్రబంధములు, దేశచరిత్రములు, మహాపురుషుల జీవితములు, ప్రకృతిశాస్త్రములు, మున్నగు ననేక గ్రంథములు మృదు మధురశైలితో నెల్లరకుఁ దేటతెల్లముగఁ దెలియునట్లు వ్రాయించి రెండేసి నెలల కొక్కొకటిగాఁ బ్రచురింపఁ బడుచుండును. కావున నుదారస్వభావులగు భాషాభిమానులెల్లరును బ్రధానపోషకులుగ, పోషకులుగ, సహాయులుగ, చందాదారులుగఁ జేరి మమ్ము బ్రోత్సహింపవేడుకొనుచున్నాము.

గరికిపాటి సేతుమాధవరావు,
గ్రంథమాలా ప్రొప్రయిటరు అండు పబ్లిషరు.

1. న్యాపతినారాయణరావు, బిఏ, బియల్, గుంటూరు. సంపాదకుడు.
2. చట్టి నరశింహారావు, ఆనరరి మెంబరు, గుంటూరు.
3. గరికిపాటి సేతుమాధవరావు, ప్రొప్రయిటర్, అండు పబ్లిషరు. గుంటూరు.

## పద్ధతులు.

1. చందాదారులు రు. 0-2-0 ప్రవేశరుసుమియ్యవలెను.
2. ప్రచురించినవెంటనే బుక్కుపోష్టు వి. పీ. గాపంపఁబడును.
3. పోష్టుకర్చులుగాక 100 పుటలు రు. 0-4-0 వంతున, చందాదారులకున్నునితరులకు నూరుపుటలకు ఆరణాలకును పంపబడును..
4. రెండునెలలకొకమారు గ్రంథములు ప్రచురించబడును.
5. ఇందు నవలలు, దేశచరిత్రలు, ప్రకృతి శాస్త్రములు, జీవితములు, మున్నగునవి వెలువడును.
6 ఇదివరకు (1) ఇందుముఖి, (2) పుష్పాంజలి, (3) ఘూర్జరతార 2 భాగములు (4) అరవింద రెండుభాగములు, (5) పౌరాణికం, (6) మైత్రేయి, ప్రచురణమయినవిగాని ప్రస్తుతము రేవియుదొరకవు. రాబోవునవి (1) రాజ్యలక్ష్మి, 2 గణాపావిారు, (చరిత్రాత్మకనాటకము.) (3) చందనలతిక, (4) మహాపురుషుని జీవితము, (5) కుండినరాజ్యవిధ్వంసము, (6) మణిమంజరి, మున్నగునవి.
7. ప్రతిఅచ్చగు గ్రంథము, రు 0-10-0 మించని గ్రంథము వుండదు.

గ్రంథమాలకు వుత్తరములువ్రాయు చిరునామా.
గరికిపాటి సేతుమాధవరావు, సమ్మోదిని గ్రంథమాలాధికారి,
గుంటూరు.

## గ్రంథమాలకు గ్రంథములు వ్రాయు కవీశ్వరులు.

1 శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులు. కాకినాడ, బందరు.

2 శ్రీ కవిరాజ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు, రాజమండ్రి.

3 శ్రీ పిశుపాటి చిదంబరశాస్త్రిగారు. కరవది.

4 శ్రీ సత్య సుబ్రహ్మణ్యేశ్వరకవులు, శతావధానులు, కలవపాముల.

5 శ్రీ ద్వివేది బ్రహ్మానందశాస్త్రిగారు, తుని.

6 శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు, రాజమండ్రి.

7 శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు, కళాశాలాపండితులు, కడప.

8 శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారు, అనకాపల్లి.

9 శ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారు, కాకినాడ.

10 శ్రీ నండూరి మూర్తిరాజుగారు, బి. యే. కాకినాడ.

11 శ్రీ కాళ్ళకూరి సాంబశివరావుగారు, బి. యే. పోలవరం.

12 శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారు, విజయనగరము.

13 శ్రీ కవిరాజ శ్రీవత్సవాయి వేంకటనీలాద్రిరాజుగారు, తుని.

14 శ్రీ శ్రీపాద సుబ్రమణ్యశాస్త్రిగారు, అష్టావధాని, పొలమూరు.

15 శ్రీ గట్టుపల్లి శ్రీరాములుగారు, బాపట్ల.

16 శ్రీ కొత్తపల్లి సూర్యారావుగారు, మేనేజరు ఆంధ్రసాహిత్యపరిషత్తు, మద్రాసు.

17 శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు, గుంటూరు.

18 శ్రీ మోచర్ల హనుమంతరావుగారు, కాకినాడ.

19 శ్రీ ఉమ్రేఆలీషాకవిగారు, పిఠాపురం.

20 శ్రీ దేవగుప్తాపు సన్యాసిరాజుగారు, కశింకోట.

21 శ్రీ రాజావత్సవాయి రాయగజపతివర్మగారు, రాజమండ్రి.

22 శ్రీ జూపూడి హనుమచ్ఛాస్త్రిగారు, శతావధాని, గుంటూరు.

23 శ్రీ రామకృష్ణకవులు, పిఠాపురం.

24 శ్రీ మతుకుమల్లి సరస్వతిశాస్త్రిగారు, గుంటూరు.

25 శ్రీ కొండపల్లి లక్ష్మణపెరుమాళ్లుగారు, ముత్యాల.

26 శ్రీ కొప్పరపు వెంకటసుబ్బారాయకవిగారు, గుంటూరుజిల్లా.

27 శ్రీ వింజమూరి వెంకటలక్ష్మీనరసింహారావుగారు, కాకినాడ.

# శ్రీమత్పురాణకల్పక కార్యస్థానము, గుంటూరు.

**మహాశయులారా!**

ఆస్తికమహాజనుల కెల్లరకుఁ బూజనీయములై, బ్రహ్మాదిదేవతాగణములకు సైత మాచార్యకములై, సృష్ట్యాదినుండి నేఁటిదనుక వినశ్వరములైన వేదభాగములై యేదివ్యచరిత్రములు శ్రోత్రపర్వములుగావించుచుండునో, వేదములయందచ్చటచ్చటఁగలయేయేచరిత్రాదికముల నేకముఖముగావించి శ్రీమన్నారాయణావతారుఁడగు వ్యాసమహర్షి ఛందోబద్ధముగ, రసవంతముగరచించి లోకోపకారము గావించెనో, పఠించినఆకర్ణించినసస్వాకృతమహాపాపనాశంకరములై, ధర్మాధర్మపరిజ్ఞానకరములై, సదాచారనిధానద్యోతకములై పరమగతిలభ్యంకరములై సదా మనల నానందవార్ధినోలలాడించుట కెయ్యవి కారణభూతములో అట్టి పరమపవిత్రగ్రంథముల, బ్రాహ్మ, పాద్మ, నారద, స్కాందాద్యష్టాదశపురాణముల సర్వజనపఠనానుకూలములగునట్లు వచనరూపమునఁ బ్రకటించి యాంధ్రలోకమునకు మహోత్సాహము కలిగించుటకన్న మిన్నయగు కర్జము లేదుగదా యని భావించి పురాణకల్పక మను పేరుతో నొక గ్రంథమాలను స్థాపించితిని. రాజాధిరాజులు ఉద్దండ పండితసింహులు పూనవలసిన యీ నాపవిత్రోద్యమము నెరవేర్చుభారము మహోదారులగు నాంధ్రమహాజనులయందుండునని వేఱె చెప్పనవసరములేదు. గాన సదయహృదయులగు నాంధ్రులెల్లరు సర్వదా సర్వవిధముల నాకనుకూల సాహాయ్యము, జేసెదరని నమ్ముచున్నాఁడను.

## నియమోద్దేశములు.

(1) వ్యాసమహర్షి ప్రోక్తములగు నష్టాదశపురాణములు నెల్లవారు చదువుట కనుకూలించునట్లు వచనరూపమునఁ బ్రకటించుట. (2) అష్టాదశపురాణములలో నొకటియై యామూలాగ్రముగ నాంధ్రభాషలో లభింపని స్కాందపురాణము ప్రథమమున వెల్లడించుట. (3) రాయల్ అక్టోవో సైజున పెద్దఅచ్చులో కథానుకూలములగు చిత్రపటములతోఁ బ్రకటించుట.

## చందాపద్ధతులు.

(1) మెంబరులుగానుండి గ్రంథములుకోరువారు రు 0-8-0 ప్రవేశరుసుముతో తమ దరఖాస్తులు పంపుకొనవలెను. (2) ప్రచురించిన వెంటనే సంపుటము వి. పి. పోస్టుగాఁ బంపఁబడును. (3) పోస్టుఖర్చులుసహా నూరు పుటలకు రూ 0-8-0 వంతున మెంబరులకుమాత్రమె గ్రంథములు పంపఁబడును.

ప్రథమమునఁ బ్రకటింపఁబడు పురాణము.

# శ్రీ స్కాంద పురాణము.

బ్రహ్మశ్రీ ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యశాస్త్రి విరచితము.

స్కాందము రెండువిధములు.

1. మహాపురాణము. 2. ఉపపురాణము.

మహాపురాణము 7 ఖండములు, 81000 శ్లోకములు గలది.

1. మాహేశ్వరఖండము. 2. వైష్ణవఖండము. 3. బ్రాహ్మఖండము 4. కాశీఖండము. 5. ఆవంతిఖండము. 6. నాగరఖండము. 7 ప్రభాసఖండము.

N. B:—శ్రీనాథవిరచితమై ఆంధ్రమున పద్యకావ్యముగనున్న కాశీఖండము ఉపపురాణాంతర్గతముగాని పైఁజెప్పిన 7 ఖండములలోనిదిగాదు.

## ప్రథమము మాహేశ్వరఖండము.

ఇందు మూడుభాగములు గలవు.

1. కేదారఖండము. 2. కుమారతీర్థప్రభావము. 3 అరుణాచలమాహాత్మ్యము.

### విషయసూచిక.

కేదారము:—1. దక్షయజ్ఞము. 2. శివలింగప్రభావము. 3. సముద్రమథనాఖ్యానము. 4. పార్వతీవివాహము. 5. కుమారదేవోత్పత్తి. 6. తారకాసురసంగరము. 7. పాశుపతాఖ్యానము. 8. చండాఖ్యానము.

### రాఁబోవునవి.

1. కుమారతీర్థప్రభావము:—1. పంచతీర్థకథావిధానము. 2. ధర్మవర్మోపాఖ్యానము. 3. మహీసాగరకీర్తనము. 4. ఇంద్రద్యుమ్నోపాఖ్యానము. 5. నాడీజంఘునికథ. 6. విశ్వంభరోత్పత్తి—తల్లక్షణము. 7. దమనకాఖ్యానము. 8. మహాప్రళయము. 9. కుమారస్వామివృత్తాంతము. 10. తారకాసురసంహారము. 11. పంచలింగస్థాపనము. 12. దీపప్రభావము. 13. ఊర్ధ్వలోకపరిమాణము. 14. బ్రహ్మాండస్థితి. 15. బర్కరేశవృత్తాంతము. 16. మహాకాలుని జన్మవిధానము. 17. వాసుదేవుని మాహాత్మ్యము. 18. కోటితీర్థప్రభావము. 19. పాండవచరిత్ర.

2. అరుణాచలమాహాత్మ్యము:—1. సనకబ్రహ్మోపాఖ్యానము. 2. గౌరీతపోవృత్తాంతము. 3. మహిషాసురసంహారము. 4. ద్రోణాచల మాహాత్మ్యము.

N. B. మాహేశ్వరఖండమునగల ముఖ్యమయినశీర్షికలుమాత్రమె ఇందుదాహరింపబడినవి. మిగిలిన ఖండముల విషయసూచికలు రాఁబోవు సంపుటములో గ్రమమున బ్రకటింపఁబడును. ఈమహాపురాణము ప్రకటించినవెనుక ఉపపురాణప్రకటనమారంభించెదము. ఉపపురాణము100000 శ్లోకములుగలది. దీనింగూర్చిముందు తెలియఁపరచెదము.

గరికిపాటి సేతుమాధవరావు,

శ్రీ పురాణకల్పక గ్రంథమాలాధికారి, గుంటూరు.

చంద్రికా ప్రెస్, గుంటూరు.

## ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా బెల్లపురవల రాఘవేంద్రరావు బహద్దూర్,
జాగిరిదారుగారు, నవాబుపేట

## ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

1 గోపరాజు వెంకటాచలపతిరావుగారు మోరి.

2 దండెంరాజు నారాయణరావుగారు, పిడుగురాళ్ళ.

3 జానపాటి సీతారామయ్యగారు, దామరచర్ల.

4 యేటూరు కోదండరామిరెడ్డిగారు, ఇందుపూరు.

5 వేలమూరి వెంకటసుబ్బారావుగారు, డిస్ట్రిక్టుమునసబ్ ఎలమంచి.

6 బుర్రా పార్వతీశంగారు, లోకల్ ఫండువోబరుసియ్యర్ గురజాల.

7 మారావఝ్ఝుల వెంకటకృష్ణసిద్ధాంతిగారు, వగ్లగుడిపాడు.

8 అమరవాది వెంకటనరసింహముగారు, గింజుపల్లె.

9 న్యాపతి హనుమంతరావుగారు, వకీలు. గుంటూరు.

10 చిరుమామిళ్ళ లక్ష్మీనారాయణప్రసాదుగారు, తహసీలుదారు.

11 వెల్లంకి రామయ్యగారు, మైలవరము.

12 రాజా మానూరు వెంకటగోపాలరావుబహద్దూరు జమీన్దారుగారు, సత్తెనపల్లి.

13 గుండెపూడి వెంకటప్పయ్య, నరసింహం గార్లు.

14 చింతపల్లి రాఘవయ్యగారు, కరణం, చింతపల్లి.

15 దివాన్ బహద్దూర్, ఎల్లేపెద్ది జానికిరామయ్యగారు.
పెన్షన్ జడ్జి. బెజవాడ.

16 నూరి పూర్ణజ్ఞానందముగారు. పోలీసుసబ్ యినస్పెక్టరు రేపల్లె.

17 తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రుల్లుగారు. చందోలు.

18 డి. మోజెస్. మిషన్ యిస్కూల్ టీచరు. రెంటచింతల.